ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 23.06.2026 | సంపుటి : 12 సంచిక : 334 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## కిషన్ రెడ్డి సమక్షంలో ఎట్టకేలకు రైల్వేమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటి

### అశ్విని వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి సమావేశం
### మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ

- ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా సమీక్ష
- రాజ్‌నాథ్ సింగ్‌తోనూ ముఖ్యమంత్రి సమావేశం
- ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం
- దేవరకద్ర డీఆర్‌ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి
- రక్షణ భూముల కేటాయింపునకు కృతజ్ఞతలు


కేంద్రరైల్వే మంత్రితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,జూన్22(జనంసాక్షి):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై వారు చర్చించారు. ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీ క్షించినట్లు సమాచారం. ఇటీవల కిషన్‌రె డ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్‌ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరా రు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్‌ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావే శంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నా రు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. సీఎం అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి.. సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ సెట్ చేశారు. ఈ సమావేశంలో ఆయన కూడా పాల్గొన్నారు. ఉప్పు నిప్పులా

మిగతా 2లో..



## ఆర్డీఎస్‌పై రాజీలేదు

### రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం : మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ హక్కుల పరిరక్షణెళి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చి చెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో

మిగతా 2లో..



### సాదాబైనామా దరఖాస్తుల
## పరిష్కారం వేగవంతం

- జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు
- ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం

మిగతా 2లో..

## కాంగ్రెస్ బూటకపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు

- ఇందిరమ్మ రాజ్యాం..ఇంటింటా సంక్షోభం
- ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన
- అధికారంలోకి వచ్చాక అందరి లెక్కలు తేలుస్తా
- ఇబ్బంది పెట్టిన ప్రతీ ఒక్కరికీ సమాధానం ఇస్తా
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి):** బీఆర్‌ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, కేటీఆర్ విమ ర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమ ర్శించారు. మడికొం డలో బీఆర్‌ఎస్ సభ్యత్వ నమో దు, ఎస్‌ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో

మిగతా 9లో..

## అటు ఓటు చోరీ.. ఇటు సీటు చోరీ..

- కావాలనే మీనాక్షి రాజ్యసభ నామినేషన్ తిరస్కరించిన భాజపా
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ సెంచరీ ఖాయం
- బూత్‌లెవెల్ ఏజంట్ల శిక్షణలో పీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హనుమకొండ(జనంసాక్షి):** సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని

మిగతా 2లో..






## ఆశలు చిదిమేసిన అగ్నిప్రమాదం

### కోచింగ్ సెంటర్‌లో మంటలు చెలరేగి 15 మంది విద్యార్థుల దుర్మరణం

- పలువురికి తీవ్రగాయాలు
- లక్నోలో భారీ అగ్నిప్రమాదం
- ఘటనపై సీఎం యోగి, ప్రధాని మోడీ , రాహుల్ తీవ్ర దిగ్భ్రాంతి

**లక్నో(జనంసాక్షి):** ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌న వూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 15 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిద్గి ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని

మిగతా 2లో..

### పశ్చిమాసియాలో శాంతి స్థాపన దిశగా
## మరో ముందడుగు

### ఇరు దేశాల మధ్య చర్చలతో యుద్ధానికి శాశ్వత ముగింపు లభించబోతోంది
### ఇరాన్‌తో సంప్రదింపులు తుది ఒప్పందానికి మంచి పునాది వేశాయి: జేడీ వాన్స్



**పారిస్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో శాశ్వత శాంతి స్థాపన దిశగా మరో ముందడుగు పడిందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య యుద్ధానికి శాశ్వత ముగింపు పలకడమే లక్ష్యంగా ఆ దేశంతో జరిపిన చర్చలు తుది ఒప్పందానికి మంచి పునాది వేశాయన్నారు. దీనివల్ల అమెరికా ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తమ సోయా, మొక్కజొన్న, గోధుమలను టెహ్రాన్ కొనుగోలు చేస్తే.. దానికి బదులుగా విదేశాల్లో ఉన్న ఇరాన్ ఆస్తులు విడిపిస్తామని పేర్కొన్నారు. తాము చేసుకున్న ప్రాథమిక ఒప్పందానికి ఇరాన్ కట్టుబడి ఉందో లేదో ధ్రువీకరించడానికి ఐక్యరాజ్యసమితి అణు తనిఖీ అధికారులు ఇరాన్‌ను సందర్శిస్తారని వాన్స్ తెలిపారు. లెబనాన్ విషయంలో సరైన సమన్వయం ఉండేలా ఇరాన్, ఇజ్రాయెల్ నేతలతో తమ అధికారులు చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. హర్మూజ్ తెరిచే ఉందని.. జల సంధి మీదుగా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయన్నారు. పాక్ మధ్యవర్తిత్వంతో ఇరుదేశాలు అవగాహన ఒప్పందంలో ముందడుగు వేశాయని ఇరాన్ అధికారులు వెల్లడించారు. పాక్ నేతలు లేకపోతే ఒప్పందం ముందుకు సాగడం కష్టతరంగా మారేదని.. మళ్లీ ఘర్షణలు తలెత్తేవని పేర్కొన్నారు. రాబోయే 60 రోజుల్లో ఒక సమగ్ర ఒప్పందానికి ఎలా చేరుకోవాలనే దాని చర్చలు కొనసాగుతున్నాయన్నారు. చర్చల ద్వారానే దౌత్యపరమైన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

## మళ్లీ వడ్డింపులకు ట్రంప్ రెడీ

ప్రపంచదేశాలకు టారీఫ్ బాదుడుకు రెండు ఆయుధాలు సిద్ధం

అమెరికా నిర్ణయంతో భారత్‌కు ఇబ్బందే..!

2లో..

## హర్మూజ్‌లో నెమ్మదించిన రాకపోకలు

- మా హర్మూజ్ మీ క్యాసినో కాదు
- ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ నేత పోస్ట్





## ఖతార్ గ్యాస్ క్షేత్రంలో భారీ పేలుడు

- 54మందికి తీవ్ర గాయాలు..
- 18మంది ఆచూకీ గల్లంతు

**ఖతార్(జనంసాక్షి):** ప్రపంచ గ్యాస్ వాణిజ్యానికి ఆయువుపట్టు వంటి ఖతార్ రస్ లఫాన్ క్షేత్రంలో బర్జాన్ ప్లాంట్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 54 మంది గాయపడగా.. 18మంది జాడ గల్లంతైంది. ఈ పేలుడుతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అయితే పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అలాగే ప్రాణనష్టంపై వివరాలు అందాల్సి ఉంది. వాస్తవానికి ఇరాన్-అమెరికా యుద్ధం వేళ ఐఆర్‌జీసీ దళాలు ఈ గ్యాస్ క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకొని భారీగా దాడులు చేశాయి. దీంతో గ్యాస్ ప్లాంట్ దెబ్బతిని భారీగా ఉత్పత్తి సామర్థ్యం పడిపోయింది. కొన్నాళ్ల క్రితమే ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గు ముఖం పట్టడంతో గ్యాస్ ఉత్పత్తి తిరిగి ప్రారంభించేందుకు ఖతార్ చర్యలు చేపట్టింది.

మిగతా 2లో..

## బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా



2లో..

## మాస్కోపై ముప్పేట దాడులు

రష్యాపై డ్రోన్లతో విరుచుకుపడ్డ ఉక్రెయిన్



# అతివేగం ముగ్గురి ప్రాణాలు బలిగొంది

- స్కూటీని ఢీకొన్న కేటీఎం బైక్
- ప్రాణాపాయ స్థితిలో మరొకరు



**వరంగల్ బ్యూరో, జూన్ 22 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇందులో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగ ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరొకరు సైకం చరణ్ తీవ్ర గాయాలతో చక్రవర్తి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. పర్వతగిరి పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన అహమ్మద్ (70) సాయంత్రం ఏడు గంటల 15 నిమిషాలకు వడ్లకొండ గ్రామానికి చెందిన తెల్లగౌడ్ (60)లు స్కూటీపై వస్తున్నారు. పర్వతగిరి మోడల్ స్కూల్ సమీపంలో పర్వతగిరి కి చెందిన చరణ్ తేజ్(16) తోపాటు సైకం చరణ్ కెటిఎమ్ బైక్ పై అతివేగంగా ఆపోజిట్ మార్గంలో వచ్చి స్కూటీని ఢీకొట్టాడు. దీంతో అహమ్మద్, చరణ్ తేజ్ లు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఎల్ల గౌడ్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు అహ్మద్ కు భార్య ఇద్దరు కొడుకులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఎల్ల గౌడు కు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. మృతుడు చరణ్ తేజ్ బైక్పై 100 స్పీడ్ కంటే ఎక్కువ వేగంతో రావడం వల్లనే ఈ ఘోర ప్రమాదం జరిగి ముగ్గురి మృతికి కారణమైనట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో మూడు కుటుంబాల్లో విషాదం నెలకొంది. అదేవిధంగా మండలంలో కూడా ముగ్గురి దుర్మరణం పై విషాదఛాయలు అలుముకున్నాయి. మైనర్లు, ఎలాంటి లైసెన్స్ లేకుండా బైకులు నడపొద్దు అని ఓ పక్క విస్తృత ప్రచారం జరుగుతున్న ఇలాంటి సంఘటనలు జరుగుతుండడం దురదృష్టకరం. ఇప్పటికైనా మైనర్లకు బైకులు ఇవ్వద్దని, అటు పోలీసులు ఇటు ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ యనమదల కోవిడ్ చికిత్సా విధానానికి
# అంతర్జాతీయ జర్నల్‌లో చోటు



**కాకినాడ (జనంసాక్షి) :** కొరోనా డెల్టా వేవ్ విలయతాండవం చేసిన సమయంలో, ఆసుపత్రుల్లో పడకలు మరియు ఆక్సిజన్ దొరకని విపత్కర పరిస్థితుల్లో, తేలికపాటి జబ్బుకు ఇంటి వద్దే ఉండి చికిత్స పొందిన రోగులపై కాకినాడకు చెందిన ప్రముఖ సాంక్రమిక వ్యాధుల నిపుణుడు డాక్టర్ మురళీకృష్ణ యనమదల చేసిన కీలక పరిశోధన ప్రతిష్ఠాత్మక జర్నల్ ఆఫ్ ప్రైమరీ కేర్ స్పెషలిస్ట్స్ తాజా సంచిక (మే-ఆగస్టు 2026)లో ప్రచురితమైంది. లక్ష్మీ వైద్యశాల వేదికగా జరిగిన ఈ అధ్యయనంలో, కోవిడ్-19 వల్ల శరీరంలో జరిగే మార్పులను (విపరీ తమైన వాపు, రక్తం గడ్డకట్టడం, బాక్టీరియా ఇన్ఫెక్షన్) అరికట్టేందుకు ఆస్పిరిన్, ప్రెడ్నిసోలోన్, అజిత్రోమైసిన్ మందులతో కూడిన ప్రత్యేక చికిత్స విధానాన్ని డాక్టర్ మురళీకృష్ణ ఏప్రిల్ 2021లో సోషల్ మీడియాలో ప్రచురించారు. ఇది తెలుగు రాష్ట్రాలలో గొప్పగా ప్రాచుర్యం పొందింది. అవే మందులను తన వద్దకు వచ్చిన పేషంట్లకు ఇచ్చి, పరిశీలించారు. అప్పట్లో విస్తృత వినియోగంలో వున్న మెడికల్ కిట్, డాక్సీసైక్లిన్, ఐవర్‌మెక్టిన్, పారాసిటమాల్, వాడిన 60 మంది రోగులతో, ఈ ప్రత్యేక విధానాన్ని పాటించిన మరో 60 మంది రోగుల ఫలితాలను ఈ పరిశోధనలో సరిపోల్చారు. డాక్టర్ యనమదల చికిత్సా విధానంలో రోగులు త్వరగా కోలుకున్నారని, కేవలం 1.7 శాతం మందికి మాత్రమే ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వచ్చిందని అధ్యయనం స్పష్టం చేసింది. అదే సాధారణ చికిత్స తీసుకున్నవారిలో 13.3 శాతం మంది ఆసుపత్రి పాలయ్యారు. అంతేకాకుండా, కోవిడ్ తర్వాత వేధించే నీరసం, పొడి దగ్గు లాంటి సమస్యలు కూడా ఈ విధానం ద్వారా గణనీయంగా తగ్గాయని డాక్టర్ మురళీకృష్ణ యనమదల ఆధారాలతో సహా అంతర్జాతీయ వైద్య సమాజానికి వివరించారు. కోవిడ్ పీడ కాలంలో డాక్టర్ యనమదల సోషల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా ప్రజలకు నమ్మకమైన, శాస్త్రీయ సమాచారాన్ని విస్తృతంగా అందించి, ప్రజల్లో భరోసా నింపారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు ఎదురైనప్పుడు, ప్రాథమిక స్థాయిలో వైద్యం అందించడానికి, ఆసుపత్రులపై భారం తగ్గించడానికి ఈ పరిశోధన ఒక చారిత్రక ఆధారంగా నిలుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. డాక్టర్ యనమదల మన దేశీయ పరిస్థితులను గమనంలో ఉంచుకొని, ప్రపంచ జ్ఞానంతో తగిన చికిత్సా రీతులు రూపొందించడంలో విశేషమైన కృషి చేస్తున్నారు. ఎయిడ్స్ చికిత్సలో 25 ఏళ్ల సరికొత్త విధానాలను ఇటీవల ప్రముఖ అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు.

# హనుమకొండ డీసీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



- హాజరైన ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**హనుమకొండ ప్రతినిధి జూన్ 22 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన డీసీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ముఖ్య అతిథులు, జిల్లా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ అభివృద్ధికి సుదీర్ఘకాలం పాటు విశేష సేవలు అందించిన మాజీ డిసిసి అధ్యక్షులు, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని శాలువా కప్పి, పూలమాలలతో అత్యంత ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎంపికైన జిల్లా కార్యవర్గ సభ్యులకు, మండల అధ్యక్షులకు టిపిసిసి అధ్యక్షులు, ఎఐసిసి ఇంచార్జ్ చేతుల మీదుగా అధికారిక నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. అధిష్టానం నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను ప్రతి ఒక్కరూ ఒక కర్తవ్యంగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ, వినూత్న పథకాలను క్షేత్రస్థాయిలోకి, ప్రతి ఇంటి గుమ్మంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా సరికొత్తగా ఏర్పాటైన ఈ నూతన బలమైన కమిటీ శ్రమించనుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఎల్ఎ సదస్సు ఇంచార్జ్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రియాజ్, కుసురు పాషా, డీసీసీ అధ్యక్షులు అయూబ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు దుద్దిళ్ల శ్రీనివాస్, నమిండ్ల శ్రీనివాస్, భట్టి శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇవి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

# డీటీవో మీదికి దూసుకొచ్చిన బొగ్గులారీ

- అక్కడికక్కడే మృతి చెందిన జిల్లా రవాణా శాఖ అధికారి బి.వెంకన్న
- వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఘటన
- విధుల్లో జాయిన్ అయిన 17 రోజులకే ఘటన
- భూపాలపల్లిలో తీవ్ర విషాదం







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ శివారులో సోమవారం ఉదయం ఘోరం జరిగింది. వాహనాలు తనిఖీ చేస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి బి.వెంకన్నను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకన్న తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పరకాల-భూపాలపల్లి హైవేపై ఆర్టీఓ ఆఫీసు ఎదురుగా వెంకన్న సిబ్బందితో తనిఖీలు చేస్తున్నారు. జెన్కో వైపు అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ అదుపుతప్పి నేరుగా వెంకన్నను ఢీకొట్టింది. లారీ బ్రేక్ వేసిన దాఖలాలు లేవు. ఢీకొన్న తర్వాత 10 మీటర్ల దూరంలో ఆగింది. లారీకి ఇన్సూరెన్స్, లోడ్ పర్మిట్ లేవు.

జగిత్యాల నుండి 17 రోజుల క్రితమే భూపాలపల్లి డీటీఓగా బదిలీపై వచ్చారు వెంకన్న. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన మహమ్మద్ సంధాని జగిత్యాలకు వెళ్లారు. కొత్త బాధ్యతలు చేపట్టి నెల కూడా కాలేదు. కుటుంబాన్ని భూపాలపల్లికి తరలించే ఏర్పాట్లు చేస్తుండగానే ఈ విషాదం చోటుచేసుకుంది. వెంకన్న మరణ వార్తతో జిల్లా వ్యాప్తంగా విషాదఛాయలు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్వస్థలం. భార్య, ముగ్గురు పిల్లలు. లంచానికి తలొగ్గని అధికారిగా జగిత్యాలలో పేరు. లారీ డ్రైవర్ కావాలనే పథకం ప్రకారం ఢీకొట్టాడా, లేదా అదుపుతప్పిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

### డీటీవో మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొన్నం

ఆర్టీఓ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న సోమవారం మరణించడం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై మంత్రి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫోన్ చేసి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన ఎంతో విషాదకరమని పేర్కొంటూ, మరణించిన అధికారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రహదారి భద్రతపై నెల రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలలో వెంకన్న చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటనపై తగిన విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరణించిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంతాపం..

భూపాలపల్లిజిల్లాలో సోమూ జరిగిన రోడ్డు ప్రమాదంలో విధినిర్వహణలో ఉన్న జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంతాపం తెలిపారు. రవాణా శాఖ కార్యాలయం వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో టిప్పర్ ఢీకొనడంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, విధినిర్వహణలో మృతి చెందిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపిన డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. విధి నిర్వహణలో ఉండగా జరిగిన ఈ ప్రమాదం దురదృష్టకరమని పేర్కొంటూ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### సంతాపం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్..

జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న లారీ ప్రమాదంలో మరణించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ సంతాపం తెలిపారు. సోమవారం రవాణాశాఖ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మరణించటం చాలా బాధాకరమని అన్నారు. ప్రధాన ఆసుపత్రిలో ఉంచిన వెంకన్న పార్థివ దేహాన్ని సందర్శించిన కలెక్టర్ భావోద్వేగానికి గురయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా జగిత్యాల జిల్లా నుండి ఇటీవల మన జిల్లాకు బదిలీపై వచ్చిన వెంకన్న విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారని తెలిపారు. అలాంటి నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వెంకన్న మహబూబాబాద్ జిల్లా మరిపెడా బంగ్లాకు చెందిన వ్యక్తి అని, 2012లో రవాణా శాఖలో ఏఎంవిఐగా ఉద్యోగం సాధించారని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వెంకన్నకు భార్య, ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం తరపున కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వెంకన్న సంతాప సభ నిర్వహించి వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలి

- ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం
- వీధి ఆహార విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి, జూన్ 22(జనంసాక్షి) :** ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వీధి ఆహార విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సంబధిత అధికారులను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన ఫుడ్ సేఫ్టీపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఆహార పదార్థాల తయారీ జరిగే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీలో పనిచేసే సిబ్బందికి ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హాస్టళ్లలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల నీటిని క్రమం తప్పకుండా పరీక్షించి, అవి భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వీధి ఆహార విక్రయ కేంద్రాలను ప్రతి వారం కనీసం 10 నుండి 15 వరకు తనిఖీ చేసి, ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావు, ఫుడ్ సేఫ్టీ అధికారి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ, పీఎంఎస్ఈ కేంద్రాల విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ఎంఈఓ కార్యాలయం ముందు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ధర్నా
- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి కె .సమ్మక్క డిమాండ్



**గోవిందరావుపేట, జూన్ 22 (జనంసాక్షి) :** ప్రీ-ప్రైమరీ, పీఎంఎస్ఈ కేంద్రాల విలీన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి కె సమ్మక్క. డిమాండ్ చేశారు. సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రీ-ప్రైమరీ విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) గొంది దివాకర్‌కు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎంఈఓ దివాకర్, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రీ-ప్రైమరీ, పీఎంఎస్ఈ కేంద్రాల విలీన నిర్ణయం అంగన్‌వాడీ వ్యవస్థను బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే విధానాలను ప్రభుత్వం విరమించుకుని, అంగన్‌వాడీ కేంద్రాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, రూ.18 వేల కనీస వేతనం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి, తాడ్వాయి ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మారాణి, గోవిందరావుపేట సెక్టార్ అధ్యక్షురాలు ఎన్ ధనలక్ష్మి, పసర సెక్టార్ బాధ్యులు భాగ్యమ్మ,పి శాంత,సిహెచ్ దీప, అరుంధతి,మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# విత్తన మేళాలో పాల్గొనండి

- నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయండి
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 22 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైతు వేదికలలో 23 నుండి 30వరకు 'విత్తన మేళా' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ వచ్చే వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా ఈ విత్తన మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచబడతాయని తెలిపారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై కొనుగోలు చేసుకునే అవకాశం ఈ మేళా ద్వారా కల్పించబడిందని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విత్తనాల ఎంపిక, సాగు పద్ధతులు మరియు పంట నిర్వహణపై సాంకేతిక సలహాలు అందజేస్తారని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమీప రైతు వేదికలో నిర్వహించే విత్తన మేళాలో పాల్గొని, తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కోరారు.



## ఇసుక క్వారీ మార్చాలంటూ
# కలెక్టర్‌కు వినతి

**కరీంనగర్, జూన్22 (జనంసాక్షి) :** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి పేరుమీద ఉన్న ఇసుక క్వారీని కొండపాకకు మార్చాలని కొండపాక ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కరీంనగర్ కలెక్టర్ చిత్రామిశ్రాను కోరారు. ఈ మేరకు వారు సోమవారం ప్రజావాణి కలెక్టర్ చిత్రమిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపాక రెవెన్యూ పరిధిలోని మానేరువాగుపై ఇసుక క్వారీ ఏర్పాటు చేసి పోతిరెడ్డిపల్లి పేరు మీద నడుపుతున్నారని అన్నారు. దీంతో కొండపాక గ్రామస్తులమైన తాము ఉపాధి కోల్పోతున్నామని, పోతిరెడ్డిపల్లి నుండి కొండపాక పేరుమీద మార్చి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూరెళ్ల కుమార్, వార్డు సభ్యులు దాట్ల శ్రీనివాస్, కత్తి సురేష్, కొలుగూరి రాజేశ్, కే తిరుపతి, నల్లగాశ కుమారస్వామి, కాసర్ల అనిల్, పాల్గొన్నారు.

## నిరుద్యోగానికి తోడు..
# ఆర్థిక సమస్యలు

- ఉరేసుకుని యువకుడు బలవన్మరణం

**నిజామాబాద్, జూన్22 (జనంసాక్షి) :** ఎంబీఏ విద్య పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగం లభించకపోవడం, ఉండడానికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఓ యువకుడు మనస్థాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన దోమ్మటి నితిన్ గౌడ్ (27) తమ గ్రామంలో సొంత ఇల్లు లేకపోవడం, అలాగే ఎంబీఏ విద్య పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగం లభించకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. కాగా సోమవారం లోంక గుడి కి వెళ్తున్నానని ఇంటి నుండి తన ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అనంతరం లోంక తండా దాటిన తర్వాత రోడ్డుపై తన బైకు నిలిపి సమీప అటవీ ప్రాంతంలో టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# రాజకీయ సమాఖ్యవాదం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి రైల్వే మంత్రితో అపాయింట్‌మెంట్ సంపాదించడం చాలా చిన్న విషయంలా కనిపించవచ్చు, కానీ ఇది భారత సమాఖ్య వ్యవస్థలో ఉన్న లోతైన రాజకీయ వాస్తవాన్ని ప్రతిబింబిస్తుంది.

సాధారణంగా ఒక రాష్ట్రానికి తన హక్కైన నిధులు, అనుమతులు తీసుకోవడానికి కేంద్ర మంత్రులను కలవడం సులభంగా ఉండాలి. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేక పక్షంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ పని కొండను తవ్వినంత కష్టంగా మారుతుంది. అపాయింట్‌మెంట్ కోసం వేచి చూడటం, మళ్ళీ మళ్ళీ అభ్యర్థించడం, చివరకు కేంద్ర అధికారపక్ష మంత్రి మాధ్యమంగా లోపలికి వెళ్ళడం.. ఇవి కేవలం మర్యాద లేమి కాదు, ఇది రాజకీయ అధికారం ఎలా పని చేస్తుందో చెప్పే సంకేతం.

*హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఉమ్మడి రైల్వే జోన్, నిలిచిపోయిన ప్రాజెక్టుల నిధులు ఇవన్నీ తెలంగాణ ప్రజలకు అత్యంత అవసరమైన సౌకర్యాలు. వీటిలో కేంద్ర వాటా నిధులు ఆపడానికి సాంకేతికంగా అనేక సాకులు చెప్పవచ్చు. డీపీఆర్ సరిగా లేదు, భూసేకరణ పూర్తికాలేదు, రాష్ట్ర వాటా జమ అవ్వలేదు అంటూ ఫైళ్ళు నెలల తరబడి బల్లల మీద పడి ఉంటాయి. అదే పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు మాత్రం అదే ఫైళ్ళు వారాల్లో పరిష్కారమవుతాయనేది బహిరంగ రహస్యం. భారత రాజ్యాంగం సమాఖ్య స్ఫూర్తిని ప్రతిపాదిస్తుంది. కానీ ఆర్థిక వనరులు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, రైల్వే వంటి అంశాలు పూర్తిగా కేంద్రం చేతిలో ఉన్నందున రాష్ట్రాలు అనివార్యంగా యాచక స్థితిలో నిలబడాల్సి వస్తుంది. ఈ అసమతుల్యత ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాలకు రెట్టింపు శిక్షగా మారుతుంది. ఒకవైపు ప్రజల నుండి ఎన్నికైన ప్రభుత్వంగా పని చేయాల్సిన ఒత్తిడి, మరొకవైపు కేంద్రం సహకారం లేకుండా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ముందుకు సాగవు.*

సంపాదకీయం
జనంసాక్షి

కిషన్ రెడ్డిని వెంటపెట్టుకుని వెళ్ళడం అనేది రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా చేసిన పని అని చెప్పాలి. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయ విభేదాలు పక్కన పెట్టి పని చేయగలమని చూపించడం ఒక సందేశం. అదే సమయంలో, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన హక్కులు పొందడానికి ప్రత్యర్థి పార్టీ నేత సిఫార్సు అవసరమైతే, అది వ్యవస్థలోని లోపాన్ని స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఇది కేవలం తెలంగాణ సమస్య కాదు. కేరళ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇదే అనుభవాన్ని పంచుకున్నారు. ఆర్థిక సమాఖ్యవాదం బలహీనపడినప్పుడు రాజకీయ సమాఖ్యవాదం కూడా డొల్లగా మారుతుంది. అపాయింట్‌మెంట్ చివరకు దొరికింది, కానీ నిధులు ఎప్పుడు వస్తాయో, ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయో అనే అసలు ప్రశ్న ఇంకా అలాగే ఉంది.

# జంక్ ఫుడ్ ప్రకటనలకు విచ్చలవిడిగా స్వేచ్ఛ ఎందుకు?

భారతదేశంలో ప్రతి రోజు లక్షలాది మంది పిల్లలు, యువత, కుటుంబాలు టెలివిజన్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా ద్వారా జంక్ ఫుడ్ ప్రకటనల బాంబర్డ్‌మెంట్‌కు గురవుతున్నారు. నూడుల్స్, చిప్స్, బిస్కెట్లు, బ్రేక్‌ఫాస్ట్ సీరియల్స్, చాక్లెట్లు, కోల్డ్ డ్రింక్స్ వంటి అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాలు "రుచికరం", "సంతోషం", "ఎనర్జీ" అనే మాయా మాటలతో మార్కెటింగ్ అవుతున్నాయి. కానీ వీటి వెనుక దాగి ఉన్న వాస్తవం భయపెట్టేది. అధిక చక్కెర, అధిక కొవ్వు, అధిక సోడియం (ఎఫ్‌ఎస్‌ఎస్) కలిగిన ఈ ఉత్పత్తులు ఊబకాయం, మధుమేహం, గుండెజబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం ఈ ప్రకటనలను నియంత్రించాలని ఆలోచిస్తున్నప్పటికీ, ఇంకా పూర్తి స్థాయి చట్టపరమైన చర్యలు లేవు. ఇది కేవలం మార్కెటింగ్ సమస్య కాదు - ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభం.




**ప్రకటనల మాయా జాలం**

ఒక ప్రముఖ సినీ నటి తన కుమారుడికి చాక్లెట్ బిస్కెట్ ఇచ్చి "మంచి ఎంపిక" అని చెప్పడం, మరో సినీ కుటుంబం "2-గ్రెయిన్" బ్రేక్‌ఫాస్ట్ సీరియల్‌ను ప్రచారం చేయడం, యూట్యూబ్‌లో కొత్త బేక్డ్ చిప్స్ "కరకరలాడే రుచి" అని ప్రకటించడం - ఇవన్నీ సాధారణ దృశ్యాలు. కానీ ఈ ఉత్పత్తుల్లో మాల్టోడెక్స్ట్రిన్, నేచర్-ఐడెంటికల్ ఫ్లేవరింగ్స్, అధిక ఉప్పు, కృత్రిమ రంగులు వంటి పదార్థాలు ఉన్నాయని ఎక్కడా చెప్పరు. "బేక్డ్" అనే పదం ఆరోగ్యకరమని భ్రమ కలిగిస్తుంది. వాస్తవానికి ఇవి అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్ - శాస్త్రవేత్తలు "వ్యసనకరం" అని వర్ణిస్తున్న ఉత్పత్తులు.

ప్రపంచవ్యాప్తంగా 3 ప్రధాన బహుళజాతి సంస్థలు 2024లో ప్రకటనల కోసం 13.2 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాయి. భారతదేశంలోనే ప్రతి నెల 2 లక్షలకు పైగా జంక్ ఫుడ్ ప్రకటనలు ప్రసారమవుతున్నాయి. పిల్లలు, యువత ఈ ప్రకటనల బాంబర్డ్‌మెంట్‌కు గురవుతున్నారు. ఫలితం? భారతదేశంలో ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్ వినియోగం దీర్ఘకాలిక వ్యాధులకు ప్రధాన కారణం.

**చట్టపరమైన లోటు**

భారత ప్రభుత్వం 2017లో "నేషనల్ మల్టీసెక్టరల్ యాక్షన్ ప్లాన్" ద్వారా ఎఫ్‌ఎస్‌ఎస్ ఉత్పత్తుల ప్రకటనలను నియంత్రించాలని ప్రకటించింది. కానీ నేటికీ అమలు బలహీనం. 2026 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు ఫ్రంట్-ఆఫ్-ప్యాక్ హెచ్చరిక లేబుళ్లు తప్పనిసరి చేయాలని సూచించింది. 2025-26 ఆర్థిక సర్వే కూడా ఈ సమస్యను హైలైట్ చేసింది. అయినప్పటికీ ప్రకటనలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.

అమెరికాలో శాన్‌ఫ్రాన్సిస్కో నగరం 10 ప్రధాన సంస్థలపై దావా వేసి, పిల్లలను లక్ష్యంగా చేసుకున్న ప్రకటనలను నిషేధించాలని కోరింది. బ్రెజిల్, చిలీ, మెక్సికో వంటి దేశాలు ఇప్పటికే కఠిన చట్టాలు అమలు చేస్తున్నాయి. భారతదేశం కూడా ఇప్పుడు ఆ దారిలో నడవాల్సిన సమయం ఆసన్నమైంది.

పిల్లలపై ప్రభావం

పిల్లలు ప్రకటనల ద్వారా ఆకర్షితులవుతారు. కార్టూన్ పాత్రలు, సినీ స్టార్లు, యూట్యూబర్లు జంక్ ఫుడ్‌ను "సరదా", "ఎనర్జీ"గా చూపిస్తారు. ఫలితంగా పిల్లల్లో ఊబకాయం, దంత సమస్యలు, ఏకాగ్రత లోపం పెరుగుతున్నాయి. పాఠశాలల చుట్టూ జంక్ ఫుడ్ అందుబాటులో ఉండటం, ప్రకటనలు పిల్లల మనసును ఆక్రమించడం - ఇవి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి.

**ప్రభుత్వ బాధ్యత**

**ప్రజారోగ్యం రక్షణ ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యం. రాజ్యాంగం కల్పించిన ఆరోగ్య హక్కును కాపాడాలి. అందుకోసం:**

- అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాల ప్రకటనలపై పూర్తి నిషేధం (పిల్లలను లక్ష్యంగా చేసుకున్నవి ముఖ్యంగా).
- ఫ్రంట్-ఆఫ్-ప్యాక్ హెచ్చరిక లేబుళ్లు తప్పనిసరి.
- పాఠశాలల చుట్టూ 500 మీటర్ల పరిధిలో జంక్ ఫుడ్ విక్రయాల నిషేధం.
- అనారోగ్యకర ఉత్పత్తులపై అదనపు పన్నులు.
- ప్రకటనల్లో పోషక విలువలు, హానులు స్పష్టంగా వెల్లడించాలి.
- ఇటువంటి చర్యలు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, స్థానిక, సాంస్కృతిక ఆహారాల అభివృద్ధికి దోహదపడతాయి. లాభాల కంటే ప్రజల ఆరోగ్యం ముఖ్యం అనే సందేశం స్పష్టంగా ఉండాలి.
- జంక్ ఫుడ్ ప్రకటనలు కేవలం వ్యాపారం కాదు - అవి భవిష్యత్ తరాల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. ప్రభుత్వం తక్షణం చట్టాలను సవరించి, కఠిన నియంత్రణలు తీసుకురావాలి. పిల్లలు, యువత ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు చేసుకునే వాతావరణం సృష్టించాలి. లేనిపక్షంలో ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులు జాతీయ సమస్యగా మారి, దేశ ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీస్తాయి.

ప్రజల ఆరోగ్యం రక్షణలో రాజకీయాలు, లాభాలు రెండవ స్థానంలో ఉండాలి. ఆరోగ్యకర భారత్ నిర్మాణం కోసం ఇప్పుడే చర్యలు తీసుకోవాలి. ఇక ఆలస్యం చేయకూడదు.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## గర్వకారణం

యోగ మతం కాదు
ఆధ్యాత్మికం లేదు
వేదాంతం కాదు
యోగ సంపూర్ణ
ఆరోగ్యకార్యక్రమం!
ఓ మతానికి ముడిపెట్టి
'అంటరానిది' చెయ్యొద్దు
బౌద్ధం జైనం సాంఖ్యం
వైజ్ఞానికజ్ఞానసంపన్నులే
యోగ రూపకర్తలు!
మతానికి బానిసచేసి
రాజకీయరంగుపులిమి
ఆరోగ్య యోగాను
ఆత్మలయోగ చెయ్యొద్దు
స్వార్థానికి వాడొద్దు!
యోగ భారతీయం!
ప్రాకృతిక వైద్యం!
'శరీర' కదలికలు
'శ్వాస'సంబంధమైన
అద్భుతఆరోగ్యప్రక్రియ!
సూర్యనమస్కారాలు
సూర్యుడుఅందరివాడు
మతానికోసూర్యుడులేడు
విటమిన్'డి'ఆధారశక్తి
గొప్పవ్యాయామప్రక్రియ!
యోగ అంతర్జాతీయం
భారత్ 'గర్వకారణం'!
స్కూళ్ళల్లో ఆస్పత్రుల్లో
కర్మాగారాల్లో యోగ
ఉచితంగా నిర్వహించు
సంపూర్ణారోగ్యంసాధించు!

-శ్యామ్‌కోల అశ్వరాజు



# సొంత మట్టి మీదే విజయం

*నిన్నటి సంచిక తరువాయి*

" సుజాతా! . నువ్వు సర్పంచ్ బిడ్డవు.

నువ్వేమో కట్టుబట్టలతో వస్తా అంటున్నావు. నా కాళ్లకేమో అరిగిపోయిన స్లిప్పర్లు ఉన్నాయి. జేబులో కనీసం బస్సు టికెట్‌కి కూడా రూపాయి లేదు. రేపు పొద్దున నిన్ను ఏడ పెట్టాలి? ఏం తినిపించాలి? సంపాదన లేని మనం ఎట్ల బతకగలం? ఆకలేస్తే ప్రేమ ముద్దలు పెట్టదు కదా సుజాతా! నన్ను క్షమించు. నీకు సుఖపడే హక్కు ఉంది. నాతో వస్తే దరిద్రమే మిగులుతుంది" అన్నాడు నిస్సహాయంగా.

ఆ మాటలకు సుజాత కళ్లల్లో నీళ్లు ఆగలేదు. కానీశేఖర్ ఆలోచనలోని చేదు నిజం ఆమెకు అర్థమైంది.

ఆ రాత్రి వాళ్లిద్దరిని అక్కడ ఎవరు చూశారు ఏమో!

మరుసటి రోజే ఊరి సర్పంచ్ మనుషులు శేఖర్‌ని రచ్చబండ దగ్గరకు లాక్కెళ్లారు.

"ఎంత గుండెరా నీకు? రూపాయి లేని దరిద్రుడివి... మా ఇంటి అమ్మాయినే ప్రేమిస్తావా? నీకు, నీకుటుంబానికి ఈ ఊళ్లో ఉండే అర్హత లేదు" అంటూ సర్పంచ్ అందరి ముందే శేఖర్‌ని, అతని తండ్రిని హీనంగా అవమానించి, ముఖం మీద ఉమ్మివేశాడు. ఆ అవమానం భరించలేక, బంధువుల హేళనలు తట్టుకోలేక, చివరకు కట్టుబట్టలతో, చిరిగిన చెప్పులతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అడుగుపెట్టాడు శేఖర్. అప్పుడు లక్ష్మమ్మ ఆదుకుంది. ఆశ్రయం ఇచ్చింది.

తాను ఎదుగుతున్నాడు. సుజాతను ఇపుడు పెళ్లి చేసుకోవచ్చు అనుకున్నాడు. ఆరా తీస్తే

అప్పటికే-సుజాతకు వాళ్ల నాన్న (సర్పంచ్) వేరే ధనవంతుల సంబంధం చూసి బలవంతంగా పెళ్లి చేసేశాడని. తెలిసిఆ రోజు శేఖర్ ఆఫీస్ గదిలో ఒంటరిగా కూర్చుని ఏడ్చాడు. కానీ బతుకు పోరాటంలో ఎక్కువసేపు ఏడవడానికి కూడా సమయం లేదు. డబ్బు సంపాదన పెరిగిన తర్వాత, వయసు పైబడుతుండటంతో పెళ్లి ప్రస్తావన వచ్చింది. అప్పటికే తెలంగాణ జిల్లాల నుండి వలస వచ్చి హైదరాబాద్‌లోనే స్థిరపడిన ఒక పెద్ద కుటుంబానికి చెందిన అమ్మాయి పద్మావతితో శేఖర్ వివాహం జరిగింది. పద్మావతి నగరంలో పెరిగినా శేఖర్ కష్టాన్ని, అతని గతాన్ని గౌరవించింది.

ముందరి గదిలో అలికిడి వినపడి చూశాడు శేఖర్. లక్ష్మమ్మ కనపడింది. సోఫాలో కూర్చుని ఫైల్స్ చూసుకుంటున్న శేఖర్ చేతులు ఒక్కక్షణం ఆగిపోయాయి. లక్ష్మక్క అంటే శేఖర్ కు ఎంతో అభిమానం. తనకు కన్న తల్లి లెక్క. అంత కన్నా ఎక్కువ.

చెప్పులు విడిచి లోపలికి వస్తున్న ప్రకాశ్ కనుపించాడు. ఏదో నిరాశలో కోపం దీనత్వం మోసుకొస్తున్నట్టున్నాడు. పద్మావతికి స్నాక్సు టీ కి చెప్పి ముందు గదిలోకి వచ్చాడు శేఖర్.

" అక్కా! బాగున్నారా! ప్రకాశ్ బాగా ఎదిగాడు. చాలా రోజులకు వచ్చారు. హోటల్ బాగా నడుస్తున్నదా? " కుశల ప్రశ్నలు వేసాడు శేఖర్.

టిఫిన్ టీ మర్యాదలయ్యాక " ఏదో పని మీద వచ్చినట్టున్నారున్నారు" అని కదిలించాడు శేఖర్.

ఎలా చెప్పాలి అని ఆలోచిస్తున్న లక్ష్మమ్మకు ధైర్యం వచ్చింది. శేఖర్ తనకు పెద్ద కొడుకు లాంటోడు. ఎక్కన్నుంచో వచ్చాడు. వెనకా ముందు ఎవరు లేడన్నాడు. తానే ఆశ్రయమిచ్చింది. తానే ఉన్నంతలో పెట్టింది. ఇపుడు ఇంత వాడయ్యాడు. తన కొడుకు ఎదిగినంత సంతోషం ఆ తల్లికి. ఆ అపార్టుమెంటు మరోసారి గోడలు ఫ్యాను అవి చూసి అసలు విషయం చెప్పింది లక్ష్మమ్మ .

" అమెరికా పోత అంటున్నడు. పైసలు బాగనే కావాలె. నీవ్వే యాదికి వచ్చినవు. నీ తమ్ముల్ని ఎట్లన్న ఆదుకోవాలె. " అంది లక్ష్మమ్మ.

శేఖర్ ప్రకాశ్ వేపు చూశాడు.

ప్రకాశ్ అవునన్నట్టు ఆశగా నవ్వాడు.

శేఖర్ కు విషయమం అర్థం అయింది. ఇపుడు ప్రకాశ్ కు కావలసినది ఆసరా! ' ప్రకాశ్ విదేశాలకు పోతే లక్ష్మక్క ఒంటరిదై పోతుంది. ఫోన్ చేసి ముందే చెప్పింది. ప్రకాశికు పెళ్లి చేయాలి. కొడుకు కోడలు తన కండ్ల ముంగట మంచిగ బతుకాలె. ఓ పాప పుడితే ఆల్ల నాన్న పేరు పెట్టు కోవాలని ఆశ. అప్పులు వద్దు. ఏం వద్దు. వానికి పని చూపియ్యాలె. నీ దగ్గర పనిలో పెట్టుకో. నీ తీరు వానికి కూడా ఓ దారి చూపియ్యాలె కొడుకా! ' అని పదే పదే చెప్పిన లక్ష్మక్క మాటలు గుర్తున్నాయి. మాట వరుసకు కొడుకు ముందు అడిగింది కాని ఆమె మనసులో మాట ముందే చెప్పింది. సముదాయిస్తూ అనేక విశయాలు చెప్తూ తన ప్రతిపాదన్న ప్రకాశ్ కు వివరించాడు.

" చూడు ప్రకాశ్! నేను ఈ సిటీకి ఎట్ల వచ్చిన్నో అమ్మకు తెలుసు. నీకు చెప్పేవుంటది. అమ్మ చేతి వంట ఎన్ని సార్లు తిన్నానో! అమ్మ ఆరోజుల్లో ఆదరించకపోతే నేను ఏమయ్యే వాడినో! " అంటూ చెప్పుకు వచ్చాడు. కాసేపు చర్చ జరిగాక అన్నాడు శేఖర్.

" చూడు ప్రకాశ్! ఎక్కడి నుండో కట్టు బట్టలతో చిరిగిన స్లిప్పర్లతో వచ్చి నేను ఇక్కడ బతికినపుడు నువ్వు బతకలేవా? అప్పు చేసి ఫారెన్ చదువులకెందుకు చెప్పు. నువ్వు నాతో వుండు. రియల్ ఎస్టేట్ వ్యాపార రహస్యాలు తెలుసుకో. నా కన్నా ఎంతో పెద్ద చదువు చదివావు. తొందరగానే సొంతంగా ఎదుగుతావు" అంటూ శేఖర్ సముదాయించాడు.

చివరకు సరేన్నాడు ప్రకాశ్.

లక్ష్మమ్మ వెళ్ల పోతుంటే ఆగమని శేఖర్ ఇంటిలోకి వెళ్లాడు. పద్మావతి చీర కనుములు స్టీల్ పళ్లెంలో పట్టు కొచ్చింది."మీ గురించి మాసారు బాగా చెపుతుంటారు " అంటూ నమస్కరించింది పద్మావతి..

లక్ష్మమ్మ ఒడి లో పెట్టి దంపతులు పాదాభివందనం చేశారు. రాక రాక వచ్చారని ప్రకాశ్ కు కొత్త బట్టలు పెట్టారు. . ఆత్మీయ గా కౌగలించుకున్నాడు శేఖర్. శేఖర్ చెప్పిన విషయాలు విన్నాక ప్రకాశ్ తన మనసు మార్చుతున్నాడు. విదేశాల చదువు కోసం ఇంట్లో లొల్లి పెట్టిన అతనికి, వాళ్లమ్మ లక్ష్మమ్మ చెప్పిన మాటలు, తమ హోటల్‌లోనే ఒకప్పుడు పనివాడిగా చేరి ఇవాళ శేఖర్ సాధించిన విజయం చూసి ఒక్కసారిగా కళ్లు తెరుచుకున్నాయి.

"శేఖర్ అన్నా... నన్ను క్షమించు. నేను అమెరికా పోత అని అమ్మను ఇబ్బంది పెడుతున్న. నువ్వు ఇంత కష్టపడి ఇక్కడే గెలిచినప్పుడు... విదేశాల దాకా పోవడం ఎందుకు అన్నా? ఈ మట్టి బిడ్డనైన నేను ఎందుకు నా సొంత ఊరిలో ఖాళీగా ఉండాలి? ఒక తరం ఆలస్యమైనా మేము కూడా ఇక్కడే వ్యాపారాల్లో గెలవాలి అన్నా. నన్ను నీ కంపెనీలో చేర్చుకో అన్నా. ! "

శేఖర్ లేచి ప్రకాశాన్ని గుండెలకు హత్తుకున్నాడు.

" నువ్వు నా తమ్ముడివిరా. లక్ష్మమ్మగారు ఆరోజు నాకు బువ్వ పెట్టకపోతే ఇవాళ నేను ఈ కుర్చీలో ఉండేవాణ్ణి కాదు. నువ్వు విదేశాల కెళ్లి ఎవరికో ఊడిగం చేయడం కాదు, మన నగరంలోనే పదిమందికి పని ఇచ్చే స్థాయికి ఎదగాలి" అన్నాడు.

శేఖర్ అతనికి కేవలం ఉద్యోగం ఇవ్వలేదు, సొంత తమ్ముడిలా చూసి వ్యాపార రహస్యాలన్నీ నేర్పాడు. ప్రకాశ్ కూడా రాత్రింబవళ్లు కష్టపడి, సైట్లలో నిలబడి పనులు చూసుకుంటూ శేఖర్ అడుగుజాడల్లో నడుస్తూ సొంతంగా ఒక బిల్డర్‌గా ఎదిగాడు. ఆ తర్వాత ప్రకాశ్ కు కూడా మంచి సంబంధం కుదిరి పెళ్లయింది.

, ఒకప్పుడు ఏ పనీ లేకుండా తిరుగుతున్న కొడుకు ఇవాళ హైదరాబాద్‌లోనే సొంతంగా ఎదిగి ఐదు పైసల అప్పు లేకుండా స్థిరపడటం చూసి లక్ష్మమ్మ కళ్లల్లో ఆనందం నిండింది.

ఓ రోజు తన క్లాస్ మేట్ వీర భద్రం ఫోన్ చేసాడు. తనకో అపార్టుమెంటు చూసి పెట్టు మన్నాడు . రిజిస్ట్రేషన్ ఇంటీరియల్స్ పూర్తయ్యా సరికి 25 ఏండ్ల పాటు లోన్ కిస్తులు .

తనకు రూపాయి లోన్ లేకుండా రెండువేల చదరపు అడుగుల అపార్మెంటు ఎపుడో సొంతమైంది. రెంటు కూడ వస్తోంది. అమ్మ లొల్లి వల్లే ఇదంతా సాధ్యమైనది అనుకున్నాడు ప్రకాశ్.

ఒకరోజు శేఖర్ ఆఫీస్ ముందర ఒక పెద్ద కారు ఆగింది. అందులోంచి శేఖర్ పుట్టిన ఊరి కొత్త సర్పంచ్, మరికొంతమంది ఊరి పెద్దలు దిగి లోపలికి వచ్చారు. వారిని చూడగానే పాత సర్పంచ్ చేసిన అవమానాలని గుర్తుకొచ్చాయి. కానీ శేఖర్ ఏమీ ఎరగనట్టు వారిని కూర్చోబెట్టాడు.

"శేఖర్ బాబూ... నువ్వు మన ఊరి బిడ్డవి. ఊరంతా నీ గురించే చెప్పుకుంటున్నారు. మన ఊరి హైస్కూల్ బిల్డింగ్ గోడలు కూలిపోయేటట్టు ఉన్నాయి. పిల్లలు చెట్ల కింద కూర్చుంటున్నారు. ఊరి బాగు కోసం నీ సహాయం కావాలి. ఒక హాస్పిటల్ కూడా కట్టించాలి బాబూ. పుట్టిన ఊరి రుణం తీర్చుకోవాలి కదా నాయనా! నీ బొడ్డు కోసిన ఊరు అది. నీ పేరు మీద పెద్ద శిలాఫలకం వేయిస్తాం" అన్నారు ఆశగా రశీదు పుస్తకం తీస్తూ.

శేఖర్ ముఖంలో ఎటువంటి చలనం లేదు. కళ్లల్లో కోపం లేదు, అలాగని ఆనందమూ లేదు. కూర్చున్న కుర్చీలోంచి వెనక్కి జరిగి, చేతిలోని పెన్ను టేబుల్ మీద గట్టిగా పెట్టేసాడు. . చాలా ప్రశాంతంగా, అంతే గంభీరంగా అన్నాడు:

"సారీ పెద్దలారా... నేను ఆ ఊరికి ఒక్క రూపాయి కూడా చందా ఇవ్వను! నేనెందుకు ఆ ఊరికి చందా ఇవ్వాలి చెప్పండి? పుట్టిన ఊరు కేవలం జన్మనిస్తుంది. కానీ నా పుట్టిన ఊరు నాకేమిచ్చింది? కేవలం పేదరికం, తండ్రి చేసిన అప్పులు, బంధువుల అవమానాలు తప్ప! నేను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకునే అర్హత కూడా లేదనే హీనస్థితిని ఇచ్చింది. నన్ను, నా తండ్రిని రచ్చబండ దగ్గర నిలబెట్టి ముఖం మీద ఉమ్మివేసి, కట్టుబట్టలతో ఊరి నుంచి వెళ్లగొట్టినప్పుడు మీ ఊరి రుణం ఏమైంది పెద్దలారా? నా బొడ్డు కోసిన ఊరు నన్ను కనీసం మనిషిగా కూడా చూడలేదు. నన్ను కులం పేరుతో వెలివేసినట్టు చూసింది. ఆ ఊరి పేరు తలచుకుంటేనే నా గుండె మండుతుంది.

" .. నా అసలైన ఊరు హైదరాబాద్! ఏ ఆధారం లేని నన్ను కడుపులో పెట్టుకుని పెంచింది. లక్ష్మమ్మగారి హోటల్‌లో ప్లేట్లు కడిగే స్థితి నుండి నా కాలి చిరిగిన స్లిప్పర్లను మార్చి, నన్ను లగ్జరీ కార్లలో తిరిగేలా చేసింది. తల దించుకుని వలస వచ్చిన నన్ను, సమాజంలో తలెత్తుకుని బతికేలా ఇంత వాణ్ణి చేసింది. ఎంతో మందికి పని కలిపించే స్ఆయికి ఎదిగాను.

నా విజయాన్ని చూసి నా తమ్ముడు ప్రకాశ్ లాంటి తెలంగాణ తరం కూడా ఇవాళ విదేశాల వైపు చూడకుండా మన నగరంలోనే వ్యాపారాల్లో ఎదిగింది. నన్ను ఇంత వాణ్ణి చేసిన నా హైదరాబాదులోని పేద పిల్లల చదువులకే నా సంపాదనంతా ఇస్తా కానీ, నన్ను అవమానించిన ఊరికి చందా ఇచ్చే ప్రసక్తే లేదు. సారీ... మీరు రావచ్చు!"


శేఖర్ కరాఖండిగా చెప్పిన మాటలకు అక్కడ ఉన్నవారంతా మూగబోయారు. వారు తెచ్చిన రశీదు పుస్తకం చేతుల్లోనే వణికిపోయింది. సమాధానం చెప్పలేక తలదించుకుని వెనుతిరిగారు. ఆఫీస్ కిటికీలోంచి విస్తరిస్తున్న హైదరాబాద్ నగరాన్ని చూస్తున్న శేఖర్ భుజం మీద ప్రకాశం నమ్మకంగా చేయి వేశాడు. నగరం అంటే కేవలం కాంక్రీట్ జంగిల్ కాదు... నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరిని కన్నతల్లిలా ఆదరించే ఒక కల్పవృక్షం అని, అవమానించిన ఊరి కంటే బువ్వ పెట్టి ఆదరించిన నగరమే గొప్పదని ఆ క్షణాన అందరికీ అర్థమైంది. లేచి నిలబడ్డ వాల్లను కూర్చో బెట్టి మర్యాదలు చేసి అన్నాడు శేఖర్.

" పెద్ద వారు మీరు . ఎంతో ఆశతో వచ్చారు. మిమ్మల్ని ఖాళీగా పంపడం మర్యాద కాదు. నాకు ఎవరి మీద కోపం లేదు.

అంటూ యాభయి వేల రూపాయల కట్ట వారి చేతిలో వుంచి దండం పెట్టాడు శేఖర్.

ఊరి పెద్దలు వెళ్ళిపోయిన తర్వాత కూడా ఆఫీస్ గదిలో ఒక రకమైన నిశ్శబ్దం అలుముకుంది. శేఖర్ ఏసీ గదిలో ఉన్నా, అతని మనసు మాత్రం ఆనాటి ఆ పాత ఎండలో, మండుతున్న రచ్చబండ దగ్గరే ఉండిపోయింది.

టేబుల్ మీద ఉన్న గ్లాసుతో నీళ్లు తాగి, కిటికీ వైపు నడిచాడు శేఖర్. బయట నగరం పరుగులు తీస్తోంది.' ' అంబర్‌పేట్ గల్లీల నుండి హైటెక్ సిటీ బిల్డింగుల దాకా ఈ నగరం ఎంత వేగంగా మారిపోయిందో! తన జీవితం కూడా అలాగే మారిపోయింది . ఈ నగరం చల్లని తల్లి. ఒక పచ్చటి మహావృక్షం అందరికీ నీడ నిస్తుంది.' అనుకున్నాడు శేఖర్.



- బి ఎస్ రాములు
సామాజిక తత్వ వేత్త
ఫో: 8331966987

# వేగం కోరుకునే తరం... నిర్మాణం కోరుకునే చరిత్ర

## *విసికె అనుభవం - తెలంగాణ ప్రశ్న*



మన కాలపు అతిపెద్ద మానసిక మార్పుల్లో ఒకటి వేగం. సమాచారం వేగంగా వస్తుంది. అభిప్రాయాలు వేగంగా మారుతున్నాయి. విజయాలు కూడా వెంటనే రావాలని ఆశించే తరం పెరుగుతోంది. ఈ తరం గురించి మాట్లాడేటప్పుడు చాలామంది +వఅబ్జి అని అంటున్నారు. కానీ ఇది కేవలం ఒక వయసు గుంపు కాదు. ఒక మానసిక స్థితి. ఫలితాలు త్వరగా కనిపించాలి. మార్పు వెంటనే జరగాలి. పోరాటం కన్నా ఫలితం ముఖ్యమనే భావన పెరుగుతోంది. కానీ రాజకీయ చరిత్ర వేరే భాషలో మాట్లాడుతోంది. అది ఓర్పు భాష. నిర్మాణం భాష. దీర్ఘకాలిక అనుసంధానం భాష.

తమిళనాడులో విముక్త చిరుతల కచ్చి ( వి.సి.కె) పార్టీ ప్రయాణాన్ని చూస్తే ఈ విషయం స్పష్టంగా కనిపిస్తుంది. ఆ పార్టీ మొన్నటి ఎన్నికలలో రెండు శాసనసభ స్థానాలను గెలిచింది. పార్లమెంటులో కూడా ప్రాతినిధ్యం ఉంది అన్నది మాత్రమే కథ కాదు. అసలు కథనం ఏంటంటే ఒక సామాజిక ప్రశ్నను రాజకీయ చర్చగా మార్చటానికి ఎంతకాలం పట్టింది? ఒక వర్గం తన గౌరవాన్ని రాజకీయ భాషలో వ్యక్తపరచడానికి ఎంత క్రమశిక్షణ అవసరమైంది?

ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు తోల్ తిరుమావలవన్ ప్రత్యేకత కూడా ఇక్కడే కనిపిస్తుంది. ఆయనను కేవలం ఎన్నికల నాయకుడిగా చూడడం పూర్తి చిత్రం కాదు. ఒక సామాజిక భావనను, ఒక చారిత్రక అనుభవాన్ని, ఒక రాజకీయ భాషగా మలచిన నాయకత్వంగా చూడాలి. ఎన్నికల విజయం ఒక ఫలితం మాత్రమే. కానీ ఆ ఫలితానికి ముందు సంవత్సరాల నిర్మాణం ఉంటుంది. గ్రామాల మధ్య సంబంధాలు, ప్రజలతో నిరంతర సంభాషణ, ఒక సిద్ధాంతానికి సామాజిక అర్థం కల్పించడంబి ఇవే అసలు పునాదులు.తెలంగాణ ప్రశ్న కూడా ఇదే.ఒక పార్టీ ఎలా పెరుగుతుంది? ప్రతి నేల తన రాజకీయాన్ని తానే ఎలా నిర్మించుకుంటుంది? సభ్యత్వం పెరిగితేనా? సోషల్ మీడియా పోస్టులు వైరల్ అయితేనా?లేక కొంతమంది నాయకులు చేరితేనా? ఇవన్నీ ఉపయోగకరమే. కానీ నిర్మాణం వాటికంటే లోతైనది.ప్రజలు ఒక సంస్థను ఆశల వేదికగా చూడడం ప్రారంభించినప్పుడు మాత్రమే నిర్మాణం ప్రారంభమవుతుంది. మనోవిజ్ఞాన శాస్త్రం చెబుతున్న ఒక సత్యం ఏమిటంటే,మనిషి వెంటనే వచ్చే ఫలితాన్ని ఎక్కువగా ఇష్టపడతాడు. దీనినే immediate gratification అంటారు. కానీ చరిత్రలో నిలిచిన ఉద్యమాలు ఎక్కువగా delayed gratification మీద నిర్మితమయ్యాయి.అంటే తక్షణ ఫలితాల కోసం కాకుండా దీర్ఘకాలిక మార్పు కోసం పనిచేసిన ఉద్యమాలు. రాజకీయ నిర్మాణం కూడా ఇదే సూత్రాన్ని అనుసరిస్తుంది.

తెలంగాణలో వి.సీ.కే వంటి రాజకీయ ప్రయత్నాలకు ఇదే ప్రధాన పాఠం కావచ్చు. తమిళనాడులో ఇచ్చిన నినాదాలు, వచ్చిన ఫలితాల నమూనాను అనుకరించడం కాకుండా వాటి వెనుక ఉన్న నిర్మాణ తత్వాన్ని అర్థం చేసుకోవడం. నాయకుడు పేరు కాదు.నాయకత్వం ఎలా సామాజిక విశ్వాసాన్ని నిర్మించిందో అర్థం చేసుకోవడం. ఎన్నికల ఫలితం కాదు. ఆ ఫలితానికి దారి తీసిన సామాజిక ప్రక్రియను అధ్యయనం చేయడం. ఈ నేల అనుభవాలతో,ఈ సమాజం ఆశలతో, ఈ తరానికి ఉన్న ప్రశ్నలతో సంభాషించగలిగితేనే ఏ రాజకీయ ఆలోచనకైనా జీవం వస్తుంది. లేకపోతే అది బయటి నుంచి వచ్చిన భావన గానే మిగిలిపోతుంది. ఎందుకంటే రాజకీయ నిర్మాణం అనేది ఒక ప్రచార కార్యక్రమం కాదు.అది ఒక మానసిక ప్రక్రియ. ఒక సమాజం తనను తాను కొత్తగా ఊహించుకోవడం.తన స్వరానికి విలువ ఉందని నమ్మడం. తన సమస్యలను సామూహిక సమస్యలుగా గుర్తించడం.ఆ నమ్మకం బలపడినప్పుడు మాత్రమే సంస్థలు నిలబడతాయి. ఎందుకంటే వేగం ఒక ఎన్నికను గెలిపించవచ్చు. కానీ నిర్మాణం మాత్రమే ఒక చరిత్రను నిర్మిస్తుంది.



ఆయిరబోయిన బిక్షపతి.(అగల్ జోయా)
సెల్ : 7993248717

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- జోనల్ కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ వినతి



**అల్వాల్, జూన్ 22(జనంసాక్షి) :** అల్వాల్ డివిజన్ పరిధిలోని పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆమె సోమవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డివిజన్‌లో నిలిచిపోయిన బీహెచ్ఈఎల్ రోడ్డు అభివృద్ధి, హరిజన బస్తీ శ్మశానవాటిక ఆధునీకీకరణతో పాటు పలు పౌర మౌలిక సదుపాయాల పనులను ఆమె జెడ్సీ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఎంఈఓ వెంకటేశ్వరరావు



**రాజేంద్రనగర్, జూన్ 22 (జనంసాక్షి) :** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గండిపేట ఎంఈఓ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పుప్పాలగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ ప్రీ-ప్రైమరీ తరగతులను మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, ప్రధానోపాధ్యాయుడు మంగ్య నాయక్‌తో కలిసి ఎంఈఓ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలకలు, విద్యా సామగ్రిని పంపిణీ చేసి, విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించుకుని మంచి విలువలు అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పురుషోత్తం, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొండిగౌరెల్లిలో ఎకరాకు రూ.60 లక్షల పరిహారం ఇవ్వాలి



**యాచారం, జూన్ 22 (జనం సాక్షి) :** ప్రభుత్వం పెంచిన భూముల మార్కెట్ విలువల ప్రకారం యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామంలో ఎకరాకు రూ.60 లక్షల నష్టపరిహారం చెల్లించాలని గ్రామ సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆమె తన పాలకవర్గం మరియు గ్రామస్థులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి , మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతులకు న్యాయమైన పరిహారం దక్కాలన్నారు. పెరిగిన భూముల విలువల ప్రకారం ఎకరాకు రూ.60 లక్షలు ఇస్తేనే భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి రైతులకు తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను ప్రతిష్టంగా నిర్వహించాలి

- కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



**మహేశ్వరం, జూన్ 22 (జనంసాక్షి) :** జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే సర్ ఇంటింటి సర్వేను ప్రతిష్టంగా నిర్వహించాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి బిల్వోలకు, బిఎల్‌ఏలకు సూచించారు. సోమవారం జల్ పల్లి సర్కిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో బీఎల్వోలకు, బిఎల్‌ఏల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...చనిపోయిన ఓటర్లు,రెండు ఓట్లు ఉన్నవారు,శాశ్వతంగా ఊరు వదిలి వెళ్ళిన ఓటర్ల వివరాలను అందించవలసిందిగా ఈఆర్వో బిఎల్‌ఎలను కోరారు. సర్ విజయవంతం కావడానికి బిఎల్‌ఎలు బిఎల్వోలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్,ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ నరేష్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం


- మంత్రి సీతక్క
- సిర్సవాడ దుందుభి వాగుపై రూ.20.20 కోట్లతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రయాణ కష్టాలకు శాశ్వత పరిష్కారం
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, జూన్ 22 (జనంసాక్షి) :** రాష్ట్రంలో మారుమూల గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రజల కష్టాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా సిర్సవాడ సమీపంలో దుందుభి వాగుపై రూ.20.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన వంతెన నిర్మాణ పనులకు ఆమె సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. సిర్సవాడ, మాదారం, గుడిగానిపల్లి వంటి గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించింది. ఆ కష్టాలకు తెరదించుతూ వంతెన పనులను ప్రారంభించాం. ప్రజల సంక్షేమం కోసం, వారి ప్రయాణ కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము నిరంతరం కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ సిర్సవాడ, మాదారం, గుడిగానిపల్లి తదితర గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వంతెన నిర్మాణం ఇప్పుడు సాకారం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, విద్యార్థులు, రైతులు, అత్యవసర వైద్య సేవలు పొందే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రజల అవసరాలను గుర్తించి, వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్



**చేవెళ్ల, జూన్ 22 (జనంసాక్షి) :** ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని, ఈ దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ కోసం సోమవారం రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లును కలెక్టరేట్‌లో కలిసి బీఆర్ఎస్వీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చటారి దశరథ్ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలను నియంత్రిస్తేనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు విద్య అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రతి పౌరుడికి విద్య హక్కును భారత రాజ్యాంగం కల్పించినప్పటికీ, పెరుగుతున్న ఫీజుల భారంతో ఆ హక్కు సామాన్య ప్రజలకు దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రైవేటు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించే సంకేతాలు ఇస్తూ, పేదలకు ఉచిత విద్య అవకాశాలను దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రోత్సాహం కల్పించడమేనని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ విధించి, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. డీఈవోను కలిసిన వారిలో బీఆర్ఎస్వీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గుండమల్ల పాండు గౌడ్, గుఫ్ఫరోద్దీన్ పటేల్, ప్రశాంత్, నొల్లాళ్ల క్రాంతి, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ బఫర్ జోన్‌లో అక్రమ పాఠశాల కూల్చివేత

**రాజేంద్రనగర్, జూన్ 22 (జనంసాక్షి) :** గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలోని మూసీ నది బఫర్‌జోన్‌లో నిర్మించిన అక్రమ పాఠశాల భవనాన్ని గండిపేట ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. గిర్దావర్ నివేదిక ఆధారంగా నిర్వహించిన పరిశీలనలో సర్వే నంబర్లు 326, 327, 328, 329 పరిధిలో ప్రభుత్వ, దేవాదాయ భూములతో పాటు బఫర్‌జోన్‌లో నిర్మాణాలు జరిగినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించి ఈనెల 11న పాఠశాల అక్రమ నిర్మాణాన్ని స్వచ్ఛందంగా తొలగించాలని నోటీసులు జారీ చేశారు. పాఠశాలను తొలగించకపోవడంతో అధికారులు రంగంలోకి దిగి అక్రమ పాఠశాల నిర్మాణాన్ని కూల్చివేశారు. అయితే, జూలై 2 వరకు నోటీసుల గడువు ఉన్నప్పటికీ ముందుగానే భవనాన్ని కూల్చివేయడం అన్యాయమని పాఠశాల నిర్వాహకులు ఆరోపించారు. పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థులు చదువుతున్నారని, వారి భవిష్యత్తు ఏమవుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి

- అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు



**అల్వాల్, జూన్ 22 (జనంసాక్షి) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్లు అధికారులను, రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆదేశించారు. అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులు వివిధ రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లకు ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను గుర్తించి జాబితాలో చేర్చాలని, చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు.

**ఇంటింటికీ తిరిగి వాస్తవాలు సేకరించాలి**

ఓటరు జాబితా సవరణ కోసం క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటికీ తిరిగి వాస్తవ సమాచారాన్ని సేకరించాలని డీసీ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో అవలంబించాల్సిన నిబంధనలు, కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు (బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్) చురుగ్గా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ యాదగిరి, మాస్టర్ ట్రైనర్స్ కైలాసపతి, నరసింహలతో పాటు అఖిలపక్ష నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ వర్మ, కృష్ణారెడ్డి, మోసిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను చెత్త కేంద్రంగా మార్చొద్దు

**రాజోలి, జూన్ 22 (జనంసాక్షి) :** తుమ్మలపల్లి హిందూ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారం అడ్వకేట్ నాగేశ్వర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్యకు వినతిపత్రం సమర్పించారు. స్మశాన వాటికలో చెత్త డంపింగ్ చేయడం వల్ల పవిత్రత దెబ్బతింటోందని, ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. వెంటనే చెత్త తొలగించి ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**చేవెళ్ల, జూన్ 22 (జనంసాక్షి) :** ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని సకాలంలో పరిష్కరించి ప్రభుత్వంపై విశ్వాసాన్ని మరింత పెంచాలి అని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర అంశాలకు సంబంధించిన మొత్తం ఏడు దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించి వేగంగా విచారణ పూర్తి చేసి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు ప్రజల హక్కులు

- అర్హులైన ప్రతి లబ్ధిదారునికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి
- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 22 (జనంసాక్షి) :** ప్రభుత్వ పథకాలు ప్రజల హక్కులని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి వివక్ష, ఆలస్యం, రాజకీయ ప్రాధాన్యతలకు అవకాశం ఉండకూడదన్నారు. లబ్ధిదారుల ఎంపికలు పూర్తిగా పారదర్శకత పాటించాలన్నారు. అర్హులైన వారందరికీ న్యాయం జరిగే వరకు ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

- గో టూ విలేజ్ కార్యక్రమం విజయవంతం చేయండి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంద కుమార్

**చేర్యాల, జూన్ 22 (జనంసాక్షి) :** మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, గో టూ విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల చేర్యాల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కో ఇంచార్జి మల్లిగారి యాదగిరి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఇంచార్జి మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మాదిగ సమాజంలో విద్య, ఉద్యోగాలపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. ఈ దిశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించారు. గ్రామ కమిటీలు, జెండా దిమ్మలు లేని ప్రాంతాల్లో ఈ నెల 25వ తేదీ నుండి 40 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమంగా ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మాదాసు యాదగిరి, లింగంపల్లి సురేష్ మాదిగ, వేల్పుల కనకరాజు మాదిగ, బస్వగల్ల నవీన్ మాదిగ, ముత్యాల రాజేష్, సొంటే విక్రమ్ మాదిగ, ముత్యాల శ్రీనివాస్ మాదిగ, బుద్దిని రాజశేఖర్ మాదిగ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ప్రభుత్వంలోనే తెలంగాణ అభివృద్ధి




**ఖిల్లా ఘనపురం, జూన్ 22 (జనం సాక్షి) :** కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందిందని అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని అయోమయం లో పడేస్తున్న కాంగ్రెస్ను భవిష్యత్తులో బొంద పెడతామని సోమవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాల కృష్ణయ్య అన్నారు ,అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను గత ఎన్నికలలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల వారిని నట్టేట ముంచిందని రైతుబంధు కోసం ప్రజలు ఎదురుచూసే కర్మ తేవడం సిగ్గుచేటని గతంలో కేసీఆర్గా ముఖ్యమంత్రి ఉన్నప్పుడు రైతులకు పెద్ద బిడ్డ లాగా ఉంటూ రైతు బంధు డబ్బు సమయానికి వేస్తూ వచ్చారని అలాగే రాష్ట్రం లో ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా చూశారని అన్నారు. ప్రజలకు అవసరమయ్యే ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్గా నిలదెత్తిన జనతా కెసిఆర్ ప్రభుత్వానిదే అని కానీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిలో జీరో మాయమాటలు చెప్పడంలో హీరో అన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు తులం బంగారం ఎక్కడ,వృద్ధులకు 4000 పింఛన్, మహిళలకు 2500 ఇస్తామన్నారు ఎలా ఎన్నో అబద్ధాలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని రాబోవు శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ రాష్ట్రం లో పార్టీ అధిక స్థానాలలో గెలిచి బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి రావడం కాయం అని మళ్ళీ కేసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని అప్పుడు మళ్లీ అన్ని అభివృద్ధి పనులు గత పది ఏళ్లలో ఎలా జరిగావో అలాగే జరుగుతాయని ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, వనపర్తి మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ వాకిటి శ్రీహరి ,వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఆంజనేయులు గౌడ్, బుచ్చిబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 2 భూపోరాటాన్ని విజయవంతం చేయాలి



**సంగారెడ్డి, జూన్ 22 (జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాల పంపిణీ కోసం ఉప్పల్ బగాయత్లోని 350 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ఉద్యమకారులకు పంపిణీ చేయాలని తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ఇచ్చిన పిలుపు మేరకు, జూలై 2న నిర్వహించనున్న భూపోరాటాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ కలబుగూర్ దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సంగారెడ్డిలోని త్రిశూల్ బ్యాంక్వెట్ హాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారుల సన్నాహక సమావేశాన్ని కలబుగూర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర పరిశీలకులు వేముల భవాని, శివశంకర్, కవిత నర్సింలు, ప్రమోద్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం చేపడుతున్న భూపోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కలబుగూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన పోరాటం కొనసాగుతుందన్నారు. జూలై 2న నిర్వహించే భూపోరాటంలో వేలాదిగా తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంగమిత్ర, జిల్లా అధ్యక్షుడు ఎం. బాలయ్య, ఎం. శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, కృష్ణమోహన్, సాయికాంత్, నితిన్ కుమార్, నర్సింలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసు శాఖ లక్ష్యం

- జిల్లా ఎస్పీ శ్రీ డి.జానకి



**మహబూబ్నగర్ రూరల్, జూన్ 22 (జనం సాక్షి) :** మహబూబ్నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా కుటుంబ వివాదాలు, భూ తగాదాలు, మోసపూరిత వ్యవహారాలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. అందిన ప్రతి వినతిపత్రాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించి, బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యల స్వభావాన్ని బట్టి తక్షణ విచారణ జరిపి, నిర్దిష్ట గడువులో నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ, ప్రజలు పోలీసు శాఖను ఆశ్రయించడం అంటే న్యాయం కోసం ఆశతో రావడం. వారి నమ్మకాన్ని నిలబెట్టడం మన అందరి బాధ్యత. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, పారదర్శకంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. అలాగే ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం చేకూరేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం పోలీసు శాఖ కర్తవ్యమని తెలిపారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు మరియు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి, జూన్ 22 (జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను శాఖల వారీగా సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును పర్యవేక్షించి, సమీక్షించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి డా. క్రిస్టినా జడ్ చోంగ్తు జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలు తమ పరిధిలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో అలాగే వార్డులు, మున్సిపల్ పట్టణాల్లో నిర్వహించిన గ్రామ సభలు, ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు తదితర కార్యక్రమాల పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి సోమవారం సాయంత్రంలోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, శాఖల వారీగా థీమ్ ఆధారంగా అమలు చేసిన కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు చేకూరిన ప్రయోజనాలు, సాధించిన లక్ష్యాలు తదితర అంశాలను నివేదికల్లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. ప్రజా పాలన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నివేదికలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, జూన్ 22 (జనం సాక్షి) :** మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్ - 2026" కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్లో "నషా ముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పహచాన్" పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్ -2026" ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడటమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించారు. మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సకాలంలో సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్లైన్ సేవలను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. లలితా దేవి, డీఆర్డీఓ జ్యోతి, జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 22 (జనం సాక్షి) :** వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిఎచ్. ప్రియాంక సూచించారు. సోమవారం జిల్లా కోఆర్డినే షన్ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. వర్షాకాలంలో ప్రభలే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్, వాంతులు, విరోచనాలు మరియు టైఫాయిడ్ మొదలగు వ్యాధుల నియంత్రణ చర్య లపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశమై వివిధ అంశాలపై అన్ని శాఖల అధికారులతో చర్చించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. జయచంద్ర మోహన్ మాట్లాడుతూ తీసుకునే చర్యల గురించి జిల్లా అధికా రులకు వివరించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీకాంత్ గ కార్యక్రమం వివరాలు మొత్తం పి.పి.టి. ద్వారా అన్ని శాఖల అధికారులకు వివరించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో నిరంతరంగా డ్రైడే ఆక్టివిటీస్ నిర్వహించాలని సూచించా రు. ప్రతి గ్రామపంచాయతీ, ప్రతి మున్సిపాలిటీలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ సర్వీలెన్స్ నిర్వహించాలని శానిటేషన్ చర్యలు చేపట్టా లని సూచించారు. విద్యా ర్థులకు పాఠశాలల్లో, హాస్టళ్లలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమన్వయ కమిటీ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

## పాత్రికేయుల సేవలు సమాజానికి దిక్సూచి



**గుమ్మడిదల, జూన్ 22 (జనం సాక్షి) :** గుమ్మడిదల మండల ప్రెస్ క్లబ్కు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. నిష్పక్షపాత వార్తలతో ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు పాత్రికేయుల సంక్షేమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత సమర్థవంతంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. పాత్రికేయుల హక్కులు, సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామనీ హామీ ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జూలై 2న జరిగే భూ పోరాటాన్ని జయప్రదం చేయండి



గద్వాల జూన్ 22( జనం సాక్షి)జోగులాంబ గద్వాల జిల్లాలో తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, భూ పోరాట ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ సంయుక్తంగా పత్రికా సమావేశం లో వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, కళాకారులు, జర్నలిస్టులు మరియు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసిన అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్లోని ఉప్పల్ బగాయత్ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు 250 చదరపు గజాల స్థలాన్ని తక్షణమే కేటాయించాలని కోరారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ కమిటీ ఏర్పాటు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తులను కమిటీలో చేర్చడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, జూలై 2న ఉప్పల్ బగాయత్లో టి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క గారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భూ పోరాట కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ

- టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు మాధవరావు
- ప్రొసీడింగ్స్ను జారీ చేసిన డీఈఓ కార్యాలయం
- ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యం జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్యకు సహకరించండి



**వనపర్తి బ్యూరో, జూన్ 22 (జనంసాక్షి) :** గత పదేళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు విద్యాభారం తగ్గించేందుకు యూనియన్ కృషి చేస్తోందనీ టీయూడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరావు స్పష్టం చేశారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పిస్తూ సోమవారం విద్యాశాఖ ప్రొసీడింగ్స్ జారీ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ ఏవో చేతుల మీదుగా ఉచిత విద్య ప్రొసీడింగ్స్ ప్రతులను టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు కు అందజేశారు. 2026-28 విద్యా సంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్ జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ఒకరికి పూర్తిగా ఉచిత విద్య, రెండో బిడ్డకు 50 శాతం ఫీజు రాయితీతో విద్య అందించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ, గత పదేళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు విద్యాభారం తగ్గించేందుకు యూనియన్ కృషి చేస్తోందన్నారు. వారి ప్రతిపాదన మేరకు ప్రతి ఏడాది విద్యాశాఖ అధికారులు ఒక విద్యార్థికి పూర్తి ఫీజు మినహాయింపు, మరో విద్యార్థికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా సర్క్యులర్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజానికి సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ రాయితీలను అమలు చేసి జర్నలిస్టుల కుటుంబాలకు సహకరించాలని కోరారు. ఈ నిర్ణయం జర్నలిస్టుల పిల్లల విద్యాభారాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూళ్లలో విద్యార్థుల శాతం పెరగాలి



**చిన్నశంకరంపేట, జూన్ 21 (జనం సాక్షి) :** ప్రీ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటుతో అంగన్వాడి కేంద్రాలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని సర్పంచ్ సంగని సునీత యాదగిరి అధికారులకు సూచించారు. సోమవారం చిన్న శంకంపేట మండలం పరిధిలోని మిర్జాపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకురావద్దని సూచించారు. అలా తీసుకువస్తే అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యం అవుతాయని అభిప్రాయపడ్డారు. మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ మాట్లాడుతూ,ఫ్రీ ప్రైమరీ పాఠశాలలు విజయవంతంగా కొనసాగాలంటే విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి బోధన చేస్తూ వారి ఆలనా పాలన చూసుకోవాలన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు నాలుగు సంవత్సరాలు నిండిన చిన్నారులను ఫ్రీ ప్రైమరీ పాఠశాలలకు పంపించాలని కోరారు. అనంతరం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధానోపాధ్యాయుడు రాంబాబును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దీప్లా రాథోడ్, ప్రధాన ఉపాధ్యాయులు పుష్పవేణి, బాలరాజు, తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లి
# జీవితాలను నాశనం చేసుకోవద్దు

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 22(జనంసాక్షి):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత, ప్రజలు మాదకద్రవ్యాల జోలికి వెళ్ళరాదనీ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. చెడు స్నేహాలు లేదా తాత్కాలిక ఆనందం కోసం గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలను సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం, సరఫరా చేయడం, తయారు చేయడం, కొనుగోలు, విక్రయించడం వంటి చర్యలన్నీ చట్టరీత్యా నేరాలని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు ప్రజలు, యువత, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ జిల్లా పోలీసు శాఖకు సహకరించాలని, సోమవారం నుండి ఈ నెల 26 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

# భూముల సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో, జూన్ 22 (జనంసాక్షి) :** భూముల రీ సర్వే, సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ లక్ష్మణచందా మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న భూముల రీ సర్వే, సర్వే తీరును పరిశీలించారు. ముందుగా ముని పెల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన రీ సర్వే తీరును కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలకు రెవెన్యూ మ్యాపులు లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, రీ సర్వే ద్వారా గ్రామాల రెవెన్యూ మ్యాపులు సిద్ధం చేయాలన్నారు. అధునాతన కొలతల యంత్రాల సామాగ్రిని ఉపయోగించి సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సర్వే చేయడం వల్ల రైతులకు సంబంధించిన భూముల సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సర్వే వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. అనంతరం చామన్ పల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సర్వే ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, తహసిల్దార్ సరిత, డిప్యూటీ ఇన్స్ పెక్టర్ విటల్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 10,922 కేసులు పరిష్కారం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ బ్యూరో, జూన్ 22 (జనం సాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వీటి ద్వారా 10922 కేసులు పరిష్కార మయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 1 కోటి 17 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1880,డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు-2864, ఈ పెట్టి కేసులు -201, డ్రంకెన్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ చట్టం కేసులు-5977, సైబర్ కేసులు -197 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 1,17,95,706 రూపా యలు బాధితులకు అందజే యాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. రాజీ మార్గం రాజా మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు ఈ సందర్భంగా సీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

- అర్జీల నమోదు, పరిష్కార ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ, ప్రతినిధి జూన్ 22 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా స్పందించాలని సూచిం చారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం, వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ అర్జీల స్థితిగతులపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదైన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన కలెక్టర్, రెవెన్యూ, ఇతర శాఖలకు సంబంధించిన వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టి, చేపట్టిన చర్యలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని ప్రజావాణి ఆన్‌లైన్ నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి డిఆర్ఓ శ్రీనివాస్ జెడ్పి సీఈవో శేషాద్రి ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మామునూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



**వరంగల్ ఈస్ట్, జూన్ 22 (జనం సాక్షి) :** వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిసిన విలీన గ్రామాలతో కలిపి మామునూరు రెవెన్యూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలంటూ కిలా వరంగల్ మండల తహసిల్దార్ ఇక్బాల్ తో పాటు వరంగల్ ఆర్డీవోకు కు సోమవారం మామునూరు మండల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. 1932లో మామునూరుకు చెందిన 1900 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం ఎయిర్పోర్టుకు ఇతర ప్రభుత్వ కార్యాలయాల కోసం స్వాధీనం చేసుకుందని, అప్పటినుండి రైతులు వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేక ఎలాంటి ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. మామునూరు మండలాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పాటుపడాలని ఈ సందర్భంగా అవినీతిపత్రంలో కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మామునర్ రెవెన్యూ మండల సాధన సమితి కన్వీనర్ ఎర్ర విజయ్ కుమార్ ,కో. కన్వీనర్ లుమాచర్ల యాదగిరి, బండి సాంబయ్య యాదవ్ ,మాచర్ల కుమారస్వామి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 22 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో సామాజిక భవన నిర్మాణం పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలో 25 లక్షల రూపాయల 2025-26 సి.ఎస్.ఆర్. నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ఆఖరు గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని, ఈ ప్రక్రియలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ, లారీలు, హమాలీల సమస్యల పరిష్కారం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, రైతులు అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని, అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తూ అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అర్హత గల నిరుద్యోగ యువతకు మందమర్రి ప్రాంతంలో జర్మనీ భాషపై శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి నిరుద్యోగి టామ్ కామ్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. త్వరలో అటవీ శాఖ అనుమతులతో నూతన గని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో 5 వేల మంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు, చెన్నూర్ మండలం సోమనపల్లి లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు చేపట్టడం జరిగిందని, చెన్నూర్ లోని డిగ్రీ, జూనియర్ కళాశాలలలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు చేపట్టి విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రులకు సంతోషం అందించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థను నవీకరిస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులు చక్కగా చదివి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రిని జూలై 15వ తేదీన ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో గతంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని పునః ప్రారంభించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జైపూర్ లో సి ఎస్ ఆర్ నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జిల్లాలో దాదాపు 200 ఇండ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, 8 వేల ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మండలం లింగంపల్లిలో అమ్మవారి బోనాలకు జిల్లా కలెక్టర్, జైపూర్ ఎ.సి.పి. లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం కోటపల్లి మండలం పారుపల్లి గ్రామంలో లక్ష్మీదేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన సొంత నిధుల నుండి 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలు కేటాయించి భూమి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 2 బోర్ వెల్ ఏర్పాటుతో పాటు 2 హైమాస్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పారుపల్లి-కోటపల్లి రహదారి నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన ఇండ్లను ప్రారంభించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 22(జనంసాక్షి ):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండలం వెల్గి గ్రామానికి చెందిన జుగునాక బాది రావు పేదవాడు అయిన తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ మండల కేంద్రానికి చెందిన జువెల్ల హుస్సేన్ తనకు స్వాతంత్ర సమరయోధుడి ధ్రువపత్రం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం వీర్దండి గ్రామ మాజీ సర్పంచ్ తన దరఖాస్తులో తాను పదవీకాలంలో చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

**వెంకటాపూర్(రామప్ప),జూన్22(జనం సాక్షి):** గంజాయి తరలిస్తున్నటువంటి ఇద్దరు యువకుల పైన కేసు నమోదు చేయడం జరిగింది. ములుగు మండల కేంద్రానికి చెందిన కుడుముల సన్నీ మరియు ఆ ప్రక్క గ్రామమైన మదనపల్లి గ్రామానికి చెందినటువంటి తన స్నేహితుడైన మరొక మైనర్ బాలులతో కలిసి మహారాష్ట్రలోని నాగపూర్ నుండి గంజాయిని తీసుకువచ్చి ములుగు పరిసర ప్రాంతాల్లో వివిధ వ్యక్తులకు సరఫరా చేస్తున్న క్రమంలో సోమవారం రోజున వెంకటాపూర్ మండల కేంద్రంలో తలపాడు చౌరస్తాలో వలను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి సుమారు 1060 గ్రాముల గంజాయి నీ సీజ్ చేయటం జరిగింది. దీని విలువ సుమారు ప్రస్తుతం మార్కెట్ విలువల ప్రకారం 8000 గా ఉంటుందనీ ఎస్ఐ చల్ల రాజు తెలిపారు.

## నేడు ఎల్కతుర్తి రైతు వేదికలో విత్తన మేళా

- హాజరుకానున్న జిల్లా కలెక్టర్ చౌహత్ బాజ్‌పాయ్

**ఎల్కతుర్తి (జనంసాక్షి) :** మండల కేంద్రములో స్థానిక రైతు వేదికలో నేటి నుండి అనగా 23-6-2026 నుండి 30 ముఫై వరకు జిల్లా కలెక్టర్ చౌహత్ బాజ్పేయి ఆదేశాల మేరకు ఏడు రోజుల పాటు జరిగే విత్తన మేళాలు నిర్వహించాలని ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ అధికారులు సైంటిస్టులు విత్తనమేలను ప్రారంభిస్తారు. ఈ విత్తన మేళాలో సన్న వడ్లు ఏడు రకాల వరి విత్తనాలు వాటిలో బిపిటి 5204.అర్ ఎస్ ఆర్ సోనా.జైశ్రీరామ్. కే ఎన్ ఎం 1638. డబ్ల్యూ జి ఎల్ 44 , కే ఎన్ ఎం 1719 గల సన్న వడ్లు ఒకే చోట రైతు వేదికనందు రైతులకు పంపిణీ చేయనున్నాము కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి మండల రాజకుమార్ . ఏ పున్నం చందర్ ఈ సందర్భంగా మీడియా ద్వారా ప్రజలను కోరు తున్నట్లు వారు ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు

# నడికూడ గ్రామ పంచాయితీ నిధులు స్వాహా!

- గ్రామ పంచాయతీ అధికారిపై సర్పంచ్ పై గ్రామ పాలకవర్గం ఆరోపణలు
- గ్రామ సభలు నిర్వహించకుండానే నకిలీ బిల్లులతో నిధులు దుర్వినియోగం




**నడికుడ జూన్ 22 (జనం సాక్షి) :** నడికూడ గ్రామంలో 6 నెలల క్రితం నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా పంచాయతీ కార్యదర్శి తో కుమ్మకు అయ్యి నకిలీ బిల్లులతో నడికూడ గ్రామ పంచాయతి కార్య దర్శి గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతి నిధులు దుర్వినియోగం చేశారని గ్రామ పాలకవర్గం ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గ సభ్యులు మీడియా ముఖంగా మాట్లాడుతూ నడికూడ గ్రామ పంచాయతి గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్నా బిక్షపతి ఎన్నికలు జరిగి 6 నెలలు గడుస్తూన్నా ఇప్పటి వరకు సాదరణ గ్రామ సభ నిర్వహించ లేదు. గ్రామ సభ గురించి వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ఎప్పుడు గ్రామ పంచాయతీ నిధుల గురించి అడిగిన సమాధానం దాటవేస్తూ, మభ్యపెడుతూ వస్తూన్నాడు, నడికూడ పంచాయతి, నల్లా బిల్లులు, ఇంటి పన్నులు వసూలు చేసిన రూపాయలు, 4, 65, 218=00 తన స్వంత ప్రయోజనాలకు వాడు కుంటు మరియు నడికూడ గ్రామమునకు మంజూరైన బిల్లులు, పని చేయకుండనే నకిలి బిల్లులు పెట్టి బిల్లులు డ్రా చేసుకుని లెక్కలు చెప్పడం లేదని ఆరోపించారు. పని చేయకుండానే డ్రా చెసిన బిల్లుల వివరాలు:- 21-05- 2026న నర్సరి విత్తనాలపై 45,200,. లైట్లపై, 100, 556, బతుకమ్మ ఖర్చులపై 1. 15,000, ఎలెక్టెడ్ నెంబర్స్ ఎలక్షన్ 161, 450, డిజిల్, బ్లీచింగ్ పౌడర్స్ 255,959, బ్లీచింగ్ బ్యాగ్స్ 56, 7593, పైపులైన్ లికేజిలపై-50,800, సిబ్బంది జీతాలు 19,000 , డోజర్ 72,0870, మోటర్ రిపేర్లపై 1,61, 570 అని మొత్తం రూపాయలు డ్రా చేసి, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ నడికూడ గ్రామ ప్రజలను మోసం చేస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని గ్రామ పాలకవర్గం మండిపడ్డారు. మండల పంచాయతీ అధికారిని వివరణ కోరగా గ్రామ పాలకవర్గం ఆరోపణపై నడి కూడ గ్రామపంచాయతీ నందు అతి త్వరలోనే బహిరంగ గ్రామ సభ ఏర్పాటు చేసి విడుదల చేసిన నిధుల వివరాలు తెలుసుకుంటామని ఎలాంటి నిధులు దుర్వినియోగం జరిగినా వారిపై చట్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సింగరేణి బొగ్గు రవాణాలో పారదర్శకత

- సింగరేణి డైరెక్టర్ వెంకన్న జాదవ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు అన్ని దశలు పారదర్శకంగా జరుగుతున్నాయని డైరెక్టర్ వెంకన్న జాదవ్ తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో సోమవారం వెంకన్న జాదవ్, ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డితో కలిసి పర్యటించారు. ముందుగా రెండవ బహిరంగ గని బొగ్గు నింపే బంకర్‌ను చూసి, పనులు, భద్రత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కొన్ని చోట్ల వస్తున్న బొగ్గు చోరీ ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తి, నిల్వ, రవాణా, అమ్మకాలు అన్నీ కంప్యూటర్ వ్యవస్థల ద్వారా జరుగుతున్నాయన్నారు. గని నుంచి బొగ్గు బయటకు వెళ్లిన క్షణం నుంచి లెక్కలు ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయన్నారు. ఉత్పత్తి అయ్యే బొగ్గులో ఎక్కువ భాగం రైలు ద్వారా, మిగిలినది రోడ్డు ద్వారా పంపిస్తున్నామన్నారు. రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనాన్ని ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాల వద్ద తూస్తామన్నారు. వాహనాలపై ఆటోమేటిక్ గుర్తింపు పరికరాలు, ఉపగ్రహ ఆధారిత కదలికల పర్యవేక్షణ, సరిహద్దు హెచ్చరిక వ్యవస్థలతో నిఘా పెట్టామన్నారు. రైలు బోగీల లోడింగ్, పంపిణీ వివరాలు కూడా డిజిటల్‌గా నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గని నిర్వాహకులు, నాణ్యత అధికారి, సిబ్బంది అధికారి, పర్యావరణ అధికారి పాల్గొన్నారు.

# బాలికపై లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం
- పోక్సో కేసులో నిందితుడికి కఠిన శిక్ష....
- దోషులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బంది కోర్టు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్



**ములుగు,జూన్22(జనం సాక్షి):** కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 సంవత్సరంలో నమోదైన క్రైం నెం.04/2023, భారతీయ శిక్ష స్మృతి మరియు పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద నమోదైన కేసులో విచారణ పూర్తి చేసి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో నిందితుడు అయిన కొరగట్ల సత్యనారాయణ (45), కన్నాయిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి.బాధితురాలిపై జరిగిన లైంగిక దాడి కేసును విచారించిన ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్విపి సూర్య చంద్ర కళ నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.6,000 జరిమానా విధించారు. అదేవిధంగా బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

ఈ కేసు దర్యాప్తులో మొదటి దర్యాప్తు అధికారి మరియు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అప్పటి ఎస్ఐ ఎం.సురేష్, తదుపరి దర్యాప్తు అధికారులు కె.శివప్రసాద్ సీఐ, ఎం.రాజు సీఐలు కీలక పాత్ర పోషించారు.

కోర్టులో కేసు సమర్థవంతంగా నడిపించడంలో కోర్టు మానిటరింగ్ అధికారి డిఎస్పి కిషోర్,కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ నాగరాజు,సీడీఓ సిబ్బంది కానిస్టేబుల్ కె. మౌనిక,పీసీ జె.మంగీలాల్ విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్ కేసు దర్యాప్తు అధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారి, కోర్టు లైజనింగ్ అధికారి, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు కేసు విజయవంతమైన తీర్పుకు సహకరించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

మహిళలు,చిన్నారులపై జరిగే నేరాల పట్ల ములుగు జిల్లా పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
23 జూన్ 2026

# ఫణిగిరి సమగ్రాభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు

**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 22 (జనంసాక్షి) :** తెలంగాణలోని ప్రాచీన బౌద్ధ వారసత్వ సంపద పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో ఫణిగిరి, గాజులబండ బౌద్ధా క్షేత్రాల్లో పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు.తెలంగాణ జెన్‌కో వైటీపీఎస్ సీఎస్ఆర్ నిధులతో ఫణిగిరి బౌద్ధ కట్టడాల పరిరక్షణకు రూ.1.60 కోట్లు, గాజులబండ కట్టడాల సంరక్షణకు రూ.23 లక్షలు నిధులు మంజూరు చేశారు. ముందుగా మంత్రి ఫణిగిరిలో పురావస్తు శాఖ వారి తవ్వకాలలో లభించిన బౌద్ధ కళాఖండాల అవశేషాలకు సంబంధించిన మ్యూజియంని సందర్శించి ఆసక్తిగా తిలకించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఫణిగిరి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన బౌద్ధ వారసత్వ కేంద్రాల్లో ఒకటని పేర్కొన్నారు. బౌద్ధల యొక్క ధర్మం, శాంతి, అహింస, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. బుద్ధుడు 29 సంవత్సరాల వయస్సులో రాజ సౌఖ్యాలు వదిలేసి దేశసంచారం చేస్తూ ప్రజలకు జ్ఞానోపదేశాలు చేశారని, మన కోరికలను అదుపులో ఉంచుకుంటే మనసు ప్రశాంతతగా ఉంటుందని పేర్కొన్నారు.నేను,నాది అనే వాటిని వదిలివేసి మనం, మనది అనుకున్నప్పుడు బాధలు ఉండవని మన ఆలోచన విధానాలే మన కోరికలకు మూలమని బోధించిన బుద్ధుని బోధనలు మరువద్దని అన్నారు.ప్రజలు కూడా లేనిపోని



ఆడంబరాలకు పోయి ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్టపోవద్దని అన్నారు.చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక, పురావస్తు,వారసత్వ సంపద పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు.బౌద్ధ పర్యాటక పటంలో తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తామని అన్నారు. ఫణిగిరి,గాజులబండ వంటి బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి ద్వారా తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక పటంలో మరింత ప్రముఖంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తవ్వకాలలో వెలుగులోకి వచ్చిన శిల్పాలు, శాసనాలు, నాణేలు తెలంగాణ చరిత్ర వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు.పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ ఇది బుద్ధుడు నడయాడిన పవిత్ర నేలని, దీనిని ఇంకా అభివృద్ధి చేసుకొనే బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ప్రభుత్వం నుండి ఇంకా నిధులు మంజూరు చేసి మెయిన్ రోడ్డు నుండి ఫణిగిరి గుట్ట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయవలసిందిగా మంత్రిని కోరగా, ఎమ్మెల్యే విజ్ఞప్తి పై వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఫణిగిరి బౌద్ధ క్షేత్ర సమగ్ర అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ నిధులతో ప్రధాన రహదారి నుంచి క్షేత్రానికి చేరుకునే డబుల్ రోడ్డు నిర్మాణం, కొండపైకి వెళ్లే మెట్లదారి నిర్మాణం, టాయిలెట్స్, పర్యాటక మౌలిక సదుపాయాల కల్పన, సందర్శకుల వసతుల మెరుగుదల చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఫణిగిరి చరిత్ర ఎంతో గొప్పదని, అలాంటి చరిత్రను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఇలాంటి బౌద్ధ కట్టడాలు మన జిల్లాలో ఉండటం మన జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో సూర్యాపేట జిల్లాను పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు ఫణిగిరి క్షేత్రం దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జునరావు, డిప్యూటీ డైరెక్టర్లు పగడం నాగరాజు, నర్సింగ్ నాయక్, ఓఎస్డీ రాజు, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగలక్ష్మి, మల్లు నాయక్, ఫణిగిరి, గాజులబండ గ్రామాల సర్పంచులు ఎర్ర సావిత్రి, వంగూరు దామోదర్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో రాజీ లేదు

- ఎమ్మెల్యే బత్తుల
- 3 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణం



**మిర్యాలగూడ, జూన్ 22 (జనం సాక్షి) :** గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన లో రాజీ పడేది లేదని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నాడు మండలం లోని ఉట్లపల్లి గ్రామంలో జరిగిన గంగమ్మ జాతర , రోడ్ శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే ధ్యేయంగా, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని గ్రామస్థులు, యాదవ సంఘ నాయకులతో కలిసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఉట్లపల్లి గ్రామం నుండి గంగమ్మ తల్లి దేవస్థానం వరకు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన బిటి రోడ్డు పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భక్తులు, గ్రామస్థులు సౌకర్యవంతంగా దేవస్థానానికి చేరుకునేలా ఈ రహదారి నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యాదవ సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ బావుల వద్ద దొంగల బీభత్సం

- మోటార్ల కేబుల్ వైర్లను ఎత్తుకెళ్లిన దొంగలు
- మండలంలో మూడుసార్లు దొంగతనాలు
- లబోదిబోమంటున్న రైతులు



**కొమురవెల్లి, జూన్ 22 (జనం సాక్షి) :** మండలంలోని కిస్టంపేట శివారులో వ్యవసాయ బావుల వద్ద మోటార్ల కేబుల్ వైర్లను ఎత్తుకెళ్లి దొంగలు బీభత్సం సృష్టించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొమురవెల్లి కిష్టంపేట గౌరయపల్లి గ్రామాలకు చెందిన సుమారు 17 మంది రైతుల బోరు, బావుల మోటార్ల కేబుల్ వైర్లను కట్ చేసుకుని ఎత్తుకెళ్లారనీ తెలిపారు. ఈ నెలలో మూడుసార్లు మోటార్ల కేబుల్ వైర్లను దొంగలించారని తెలిపారు. వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం కిష్టంపేటకు చెందిన బొంగు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్లో ఇలాంటి ఘటనలు జరగడం వల్ల పొలం పనులకు అంతరాయం కలుగుతుందని, విలువైన కేబుల్ వైర్లను తిరిగి అమర్చుకోవాలంటే ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. వెంటనే దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ, జూన్ 22 (జనం సాక్షి) :** చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పే ఆలయాలైన పాఠశాలల్లో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను, ఏకాగ్రతను పెంపొందిస్తుందని



పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ, పాఠశాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను, సభ్యులను ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఎంఈఓ సలీం షరీఫ్, ఓరుగంటి కిట్టు, స్థానిక కౌన్సిలర్ సైది బాబు, చెన్నకేశవరావు, పందిరి సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటరమణ, దేవరశెట్టి శంకర్రావు, సతీష్, సాయి, ప్రసాద్, ఓరుగంటి రమాదేవి, యధా రాణి, నాగలక్ష్మి, స్వాతి, సత్య, విజయలక్ష్మి,రంగారావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే జారే



**చంద్రుగొండ, జూన్ 22 (జనం సాక్షి) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించే చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలను ఆయన "ఓటు చోరీ"గా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. సోమవారం చంద్రుగొండ మండల పరిధిలోని ఎస్ ఆర్ గార్డెన్లో మండల కాంగ్రెస్ శ్రేణులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడడం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు మరియు ప్రతి బాధ్యతగల ప్రజాప్రతినిధి కర్తవ్యమని స్పష్టం చేశారు. గ్రామాలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎవరైనా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడితే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిదిద్దే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యేకించి యువ ఓటర్లు, మహిళలు, వృద్ధులు మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల ఓటు హక్కులు కోల్పోకుండా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు సమాన విలువ ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల జాబితాల్లో జోక్యం చేసుకోవడం సమంజసం కాదని అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారే పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును పరిరక్షించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను కాపాడిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, తుమ్మ రాంబాబు,అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, బొర్రా సురేష్, మహేష్, తుమ్మలపల్లి సురేష్, యాసం కాశీ విశ్వనాథ్, కేశ బోయిన నరసింహారావు, పంచాయతీ సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరి కోటను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం

- అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

**భువనగిరి, జూన్ 22 (జనం సాక్షి) :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చారిత్రాత్మక భువనగిరి కోటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. కోటలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం



మంత్రి, ప్రజాప్రతినిధులు కలిసి కోట పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి కోట అభివృద్ధి ద్వారా జిల్లాలో పర్యాటక రంగానికి కొత్త ఊపిరి లభిస్తుందని అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధిలో పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న ఆయన, పనుల నిర్వహణలో కాంట్రాక్టర్లు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. చారిత్రక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన భువనగిరి కోటను సందర్శించేందుకు భవిష్యత్తులో దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో భువనగిరి కోట తెలంగాణలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఒకటిగా అవతరించనుందని ప్రజాప్రతినిధులు తెలిపారు.

## అర్హులైన పౌరులందరినీ సర్‌లో భాగస్వామ్యం చేయాలి



**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 22 (జనం సాక్షి) :** జిల్లాలో అర్హులైన పౌరులందరూ ఈ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాశీ లో భాగస్వామ్యం చేయాలని, ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల జూన్ 25 నుండి జూలై 24 వరకు జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి ఒక బూత్ ప్రతినిధిని నియమించి వివరాలు అందించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ వారికి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు చేర్చడం, తొలగించడం, సవరణలు చేయడం వంటి సేవలను https://voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

## యూరియా సరఫరాపై గణాంకాలు వెల్లడించిన మంత్రి తుమ్మల

- గత వానాకాలం 58,907 ఎకరాల్లో వరి సాగు
- ఈ సీజన్ లో 8,801 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు
- గత సీజన్ లో 26.44 లక్షల బస్తాలు యూరియా కొనుగోలు
- ఈ సీజన్ లో ఇప్పటి వరకు 23.87 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 22 (జనం సాక్షి) :** యూరియా సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వాన్ని భదనం చేసే ప్రతిపక్ష పార్టీలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వాస్తవ గణాంకాలు వెల్లడించారు. గత వానాకాలం ఇదే సమయానికి 58,967 ఎకరాల్లో వరి నాట్లు వేయగా ఈ సీజన్ లో ఇప్పటి వరకు కేవలం 8,801 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు వేసారులి.విస్తీర్ణం తక్కువ ఉన్నప్పటికీ యూరియా కొనుగోళ్లు చూస్తే గత వానాకాలం సీజన్ లో 26.44 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేయగా ఈ సీజన్ లో ఇప్పటి వరకు 23.87 లక్షల బస్తాల యూరియా రైతాంగం కొనుగోలు చేశారు.వర్షాలు లేక వరి నాట్లు అనుకున్న విస్తీర్ణంలో వేయక పోయినా రైతులు ముందస్తుగా యూరియా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకున్నారంటే రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరాలో ఎక్కడ లోటు లేదనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 85 లక్షల బస్తాల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలని ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని యూరియా సరఫరా పై వాస్తవాలను మంత్రి తుమ్మల ప్రకటించారు.

# ఈ ఏడాది 96.26 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలి

- మణుగూరు ఏరియాలో మరో 15-20 సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి

**మణుగూరు, జూన్ 22 జనం సాక్షి) :** మణుగూరు ఏరియాలో మరో 15-20 సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్.వి సూర్యనారాయణ స్పష్టం చేశారు. సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఇతర ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని చేసిమోదీపి, పీజీఓన్-2 సందర్శించారు. క్షేత్ర స్థాయిలో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా ప్రక్రియను వాడు పరిశీలించారు.మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి యంత్రాల స్థాయిలో వినియోగించుకోవాలని అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని, నాణ్యమైన బొగ్గుని ఉత్పత్తి వినియోగదారులకు సరఫరా చేయాలని సూచించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి మణుగూరు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 96.26 టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు సమిష్టి కృషి చేసి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. వర్షకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గనుల్లో వర్షపు నీటిని బయటకు పంపడానికి అన్ని రకాల పంపులను మోటార్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో సింగరిణి బొగ్గు, చోరికి గురైందంటూ దిస్తున్న కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. మణుగూరు ఏరియాతో పాటు సంస్థ మొత్తంలో బొగ్గు రవాణా వ్యవస్థ అత్యంత విరర్బండీగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తోందని వివరించారు.గనుల్లో బొగ్గు ఉత్పత్తి అయిన నుండి వినియోగదారుడి వద్దకు చేరి వరకు ప్రతి దశ డిజిటల్‌గా నమోదవుతుంది. మొత్తం బొగ్గు రవాణాలో 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా జరుగుతోంది. బొగ్గు కటాయింపులన్నీ శాప్ ఆధారిత సమగ్ర వ్యవస్థ ద్వారా ముంది. డిజిటల్ నమోనవుతాయని, ప్రతి టన్ను బొగ్గు కదలికలను కాయ్ శాప్ ఇతర ఆన్లైన్ సాపేటి వద్ద ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందన్నారు.జిపిఎస్ జిఆర్పిఎస్ రోడ్డు మార్గంలో వెళ్లి ప్రతి బొగ్గు లారీ ఎలక్ట్రానికి పయిచిడి వద్ద ఖచ్చితమైన తూకం చేయబడుతుందని, వీటికి తోడు ఎఫ్ ఆర్ ఐ డి (వీడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) ఆధారిత బూమ్ ట్యారియర్లు, ట్రాకింగ్ వ్యవస్థలు మరియు జియోఫెన్సింగ్ సాంకేతికత ద్వారా. వాహనాలు నిర్దేశిత రూట్ దాటకుండా రియల్ టైమ్ లో నిరంతరం బ్లాక్ చేయబడతాయిని, రవాణాకు హోలోగ్రామ్ చలానాలను, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణ ద్వారా జరుగుతుందన్నారు. అలాగే రైల్వే మార్గంలో కూడా ప్రతి వ్యాగన్ లోడింగ్, డిస్పాది వివరాలు డిజిటరీగా రికార్డ్ చేయబడతాయన్నారు. ఏరియా ఆనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... పీకెఓన్-2 రం ప్రాజెక్ట్ (ప్రకాశం




ఖని ఓపెన్ క్యాస్ట్ 2) ఆక్షన్ వేయడం జరిగిందని, ఈ ప్రాజెక్ట్ సింగరేణికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మణుగూరు ఏరియాలో మరో 15-20 సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే మణుగూరు ఓసి విస్తరణ ప్రాజెక్ట్ భూసేకరణ జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో..,ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్,రక్షణ డి వెంకట్ రామారావు,ఎస్.రమేష్, ఏ జి ఎం (పర్సనల్) జి.శివ ప్రసాద్ , (సివిల్) డివై. సిఎంఓ జ్యోతిర్మయి , డిజిఎం (ఏరియా వర్క్ షాప్) టి. శ్రీకాంత్ , క్వాలిటీ హెచడి నాగ రమేష్ , ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కల్లేపల్లి స్వప్నా, సీనియర్ (ఐటి) ప్రోగ్రామర్ సాయిల సురేశ్, డివైఎస్ఈ(సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.




# లాభాల్లో ముగిసిన సూచీలు

## సెన్సెక్స్ 291+, నిఫ్టీ 90+

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, చమురు ధరలు బ్యారెల్ 80 డాలర్ల దిగువన కొనసాగుతుండడం స్టాక్ మార్కెట్లో మరోసారి కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ముఖ్యంగా ఐటీ, ఫార్మా స్టాక్స్‌లో కొనుగోళ్లు కలిసొచ్చాయి.
సెన్సెక్స్ ఉదయం 77,160.67 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,802.90) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77,325.56 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 291.17 పాయింట్ల లాభంతో 77,094.07 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 89.80 పాయింట్ల లాభంతో 24,102.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, రిలయన్స్, ఇన్ఫోసిస్, బీఈఎల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ట్రెంట్,



ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4210 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఆధార్ మొబైల్ యాప్‌లో ఈ సదుపాయం 6 నెలలు ఫ్రీ

**న్యూఢిల్లీ:** భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ తన మొబైల్ యాప్‌లో ఇ-మెయిల్ అప్‌డేషన్‌పై రుసుములు తొలగించింది. ప్రస్తుతం ఇ-మెయిల్ ఐడీ అప్‌డేషన్ కోసం రూ.75 చొప్పున ఫీజు వసూలు చేస్తుండగా.. జులై 1 నుంచి ఆరు నెలల పాటు అంటే 2026 డిసెంబర్ 31వరకు ఉచితంగా అప్‌డేట్ చేసుకునే సదుపాయాన్ని ఉడాయ్ కల్పిస్తోంది. మీ ఇ-మెయిల్‌ను అప్‌డేట్ చేసుకోవడం ద్వారా ముఖ్యమైన సమాచారం ఎప్పటికప్పుడు అందుకోవచ్చు. ఆధార్‌కు సంబంధించిన సేవలను సులభతరం చేయడంలో భాగంగా కొన్ని రోజుల క్రితం ఉడాయ్ ఆధార్ మొబైల్ యాప్‌ను లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు అందుబాటులో ఉన్న ఈ యాప్‌లో ప్రస్తుతం మొబైల్ నంబర్, అడ్రస్ అప్‌డేట్, బయోమెట్రిక్ లాక్/ అన్‌లాక్, ఆధార్ వివరాలు సెలక్టివ్ షేరింగ్, అథంటికేషన్ హిస్టరీ, ఇ-ఆధార్ డౌన్‌లోడ్ వంటి తదితర సేవలు లభిస్తున్నాయి. ఆధార్ నంబర్‌కు ఇ-మెయిల్ ఐడీని ఎక్కువ మంది అనుసంధానం చేసుకునేలా ప్రోత్సహించడంలో భాగంగా ఈ ఏడాది చివరి వరకు మొబైల్ యాప్ ద్వారా ఈ సదుపాయాన్ని ఉచితంగా అందించనున్నారు. ఆ తర్వాత రుసుముల గురించి సమీక్షించి తదుపరి నిర్ణయం తీసుకోనున్నారు. మొబైల్ యాప్ కాకుండా ఇతర మార్గాల్లో అప్‌డేట్ చేసినప్పుడు రుసుములు వర్తిస్తాయి.

## రూ.15 వేల బడ్జెట్‌లో బెస్ట్-10 స్మార్ట్‌ఫోన్స్..

**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్స్‌లో కీలకమైన హై-బ్యాండ్‌విడ్త్ మెమొరీ చిప్స్‌కు ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది ఎస్‌కే హైనిక్స్ రాణించడానికి కారణమైంది. ఎన్విడియా, గూగుల్ వంటి దిగ్గజ కంపెనీలకు మెమొరీ చిప్స్‌ను ఎస్‌కే హైనిక్స్ సరఫరా చేస్తుంటుంది. 2025లో అంతర్జాతీయంగా హెచ్‌బీఎం మార్కెట్‌లో ఈ కంపెనీ మార్కెట్ వాటా 61 శాతంగా ఉంది. ఈ రంగంలో శాంసంగ్‌కు 17 శాతం, మైక్రాన్‌కు 21 శాతం వాటా ఉంది. 1983లో హ్యుందాయ్ గ్రూప్ హైనిక్స్‌ను నెలకొల్పింది. రెండు దశాబ్దాల క్రితం, అంటే 2002-2003లో మధ్య ఈ కంపెనీ తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయింది. భారీ విస్తరణ ప్రణాళికలు, అదే సమయంలో ఆఖీంఓ ధరలు భారీగా కుంగిపోవడంతో కంపెనీ పరిస్థితి దిగజారింది. దీంతో అమెరికాకు చెందిన ప్రత్యర్థి కంపెనీ మైక్రాన్ టెక్నాలజీకి దీన్ని విక్రయించేందుకు ఒప్పందం కూడా కుదిరింది. అయితే, చివరి నిమిషంలో ఆ డీల్ క్యాన్సిల్ అయ్యింది. ఆ తర్వాత కంపెనీ కొన్నాళ్ల పాటు క్రెడిటర్ల చేతికి వెళ్లింది. పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా 2003లో హ్యుందాయ్ గ్రూప్ యాజమాన్య బాధ్యతల నుంచి వైదొలిగింది. ఓ విధంగా చెప్పాలంటే వదిలించుకుంది. తర్వాత ఎస్‌కే గ్రూప్ దీన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే కంపెనీ ఏఐ బూమ్ కారణంగా ఫీనిక్స్ పక్షిలా ఈ స్థాయికి చేరడం విశేషం. మరోవైపు అమెరికా స్టాక్ మార్కెట్‌లో లిస్టయ్యేందుకు ఎస్‌కే హైనిక్స్ సన్నాహాలు చేస్తోంది.

## 1,000 మంది ఉద్యోగులను తీసేసి.. 50 రోబోలను పెట్టుకొని..

పలు రంగాల్లో ఉపాధి అవకాశాలపై కృత్రిమ మేధ, రోబోటిక్స్ గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దేశీయ, ప్రపంచస్థాయి కంపెనీల్లో లేఆఫ్‌లకు ఏఐ టూల్స్, రోబోలు ప్రధాన కారణంగా మారుతున్నాయి. తాజాగా అమెరికాకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం జనరల్ మోటార్స్ 1000కిపైగా ఉద్యోగాలను తొలగించింది. ఆ స్థానాలను రోబోలతో భర్తీ చేసింది. ఈ మార్పు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మిషిగన్‌లోని తన కేంద్రకార్యాలయంలో కొలాబరేటివ్ రోబోట్స్ (కోబోట్స్)ను జనరల్ మోటార్స్ విధుల్లోకి తీసుకువచ్చింది. వాహనాల అసెంబ్లింగ్‌లో మిగతా ఉద్యోగులతో కలిసి కోబోట్స్ పనిచేస్తున్నాయి. తమ కార్యకలాపాల్లోకి అధునాతన సాంకేతికతను చొప్పించే ప్రయత్నాల్లో భాగంగా ఈ రోబోలను తీసుకొచ్చామని కంపెనీ ప్రతినిధి కెవిన్ కెల్లీ వెల్లడించారు. అన్ని భద్రతా



నియమాలను పాటిస్తూనే, తమ ఉత్పత్తులు పోటీని తట్టుకునేలా చూసుకునేందుకు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే జనరల్ మోటార్స్ నిర్ణయంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మెషిన్లు తమ ఉద్యోగాలను లాగేసుకుంటున్నాయని ట్రేడ్ యూనియన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. "వెయ్యి ఉద్యోగాలు పోయాయి.. ఇప్పుడు రోబోలు వచ్చాయి. ఇదే భవిష్యత్తు అంటున్నారు. ఇదే కొనసాగితే.. ప్రజలకు ఉద్యోగాలు ఉండవు" అని యూనియన్ ప్రతినిధులు వాపోయారు.

## పతనం అంచుల నుంచి ఫీనిక్స్‌లా..

### 25 ఏళ్ల శాంసంగ్ ఆధిపత్యానికి 'హైనిక్స్' చెక్!

శాంసంగ్.. ప్రపంచంలో ఈ పేరు పరిచయం లేనివారుండరు అంటే అతిశయోక్తి కాదు. దక్షిణ కొరియాలోనే అతిపెద్ద కంపెనీ. ఎలక్ట్రానిక్స్ రంగంలో తనదైన ముద్ర వేస్తూ గడిచిన 25 ఏళ్లుగా మార్కెట్ విలువపరంగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. దీన్ని అధిగమించడం అసాధ్యమనుకున్నారంతా. కానీ దాన్ని ఓ కంపెనీ సవాల్‌గా తీసుకుంది. రెండు దశాబ్దాల క్రితం అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆ కంపెనీ.. అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. ఏఐ బూమ్‌ను అందిపుచ్చుకుని శాంసంగ్ ఆధిపత్యానికి చెక్ పెట్టింది. అదే దక్షిణకొరియాకు చెందిన మెమొరీ చిప్స్ తయారీ సంస్థ ఎస్‌కే హైనిక్స్ సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఎస్‌కే హైనిక్స్ షేరు విలువ 5.7 శాతం పెరిగింది. దీంతో కంపె




నీ మార్కెట్ విలువ 2082.5 ట్రిలియన్ వాన్‌ల (1.35 ట్రిలియన్ డాలర్లు)కు చేరింది. అదే సమయంలో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ విలువ 2081.3 ట్రిలియన్ వాన్‌లుగా ఉంది. ఈ శతాబ్దం ఆరంభం (2000వ సంవత్సరం) నుంచి దక్షిణ కొరియాలో అతిపెద్ద మార్కెట్ విలువ కలిగిన కంపెనీగా శాంసంగ్ కొనసాగుతోంది. దాన్ని ఎస్‌కే హైనిక్స్ తాజాగా అధిగమించింది. అయితే, తమ ప్రిఫర్డ్ షేర్లను కూడా పరిగణనలోకి తీసుకుంటే కంపెనీ మొత్తం మార్కెట్ విలువ దాదాపు 2,252 ట్రిలియన్ వాన్‌లుగా ఉంటుందని శాంసంగ్ పేర్కొంటోంది.

## ఏఐ జోరుతో భారత్‌లో డేటా సెంటర్ల వృద్ధి

### గోల్డ్‌మన్ శాక్స్

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ల మార్కెట్లలో ఒకటిగా భారత్ నిలిచింది. ఆసియాలో భారత్, జపాన్, ఫిలిప్పీన్స్ అగ్రగామి వృద్ధి మార్కెట్లుగా అవతరించినట్లు గోల్డ్‌మన్ శాక్స్ నివేదిక వెల్లడించింది. ఏఐ, క్లౌడ్, డేటా స్థానికీకరణ నిబంధనల కారణంగా భారత్‌లో డేటా సెంటర్ల రంగంలో అనూహ్యమైన వృద్ధి కనిపిస్తోందని పేర్కొంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి, కృత్రిమ మేధస్సు అనువైన భౌగోళిక పరిస్థితులు, భారీగా ఇంజినీరింగ్ టాలెంట్, పశ్చిమాసియాకు సమీపంలో ఉండటం వంటి వాటివల్ల ఈ రంగం శరవేగంగా విస్తరిస్తోందని తెలిపింది. దేశంలో ముంబయి, చెన్నై నగరాలు ప్రధాన డేటా సెంటర్ కేంద్రాలుగా ఉండగా.. ఆ తర్వాత స్థానాల్లో దిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు ఉన్నాయి. సముద్రగర్భంలో ఉండే కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఈ నగరాలకు అనుకూలంగా మారాయి. ఏఐ వేగంగా విస్తరిస్తుండడం వల్ల డేటా సెంటర్లను డిజైన్ చేసే, విక్రయించే విధానాలు ప్రాథమికంగా మారుతున్నాయని నివేదిక పేర్కొంది. సాంకేతికత కస్టమర్ల కాలపరిమితులను, మౌలిక సదుపాయాల అవసరాలను ప్రాథమికంగా మారుస్తోందని తెలిపింది. ఇటీవల వెలువడిన నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం దేశంలో డేటా సెంటర్ల సామర్థ్యం 2025 చివరి నాటికి 1.6 గిగావాట్లను దాటింది. ప్రస్తుతం 0.32 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యం నిర్మాణ దశలో ఉండగా.. మరో 2.92 గిగావాట్ల ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని ఆ నివేదిక పేర్కొంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.40 | ₹ 5.42 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,45,800 | ₹ 1,59,060 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,95,000

# ఎవరీ ఆండీ బర్న్‌హామ్?

## బ్రిటన్ పీఠం 'కింగ్ ఆఫ్ నార్త్'దేనా?

**లండన్:** దశాబ్ద కాలంగా రాజకీయ అస్థిరతతో సతమతమవుతోన్న యూకేలో మరోసారి అధికార పీఠం ఖాళీ అయ్యింది. ప్రధానమంత్రి పదవికి కీర్ స్టార్మర్ వైదొలగడంతో నాయకత్వ సంక్షోభం ఎదురైంది. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో యునైటెడ్ కింగ్డమ్ పాలనా పగ్గాలు అందుకునే తదుపరి నేత ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేరు ఆండీ బర్న్‌హామ్. లేబర్ పార్టీలో 'కింగ్ ఆఫ్ ది నార్త్'గా పేరొందిన ఆండీ కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అవకాశం కన్పిస్తోంది. ఇంతకీ ఎవరాయన? గ్రేటర్ మాంచెస్టర్ మేయర్‌గా పనిచేసిన ఆండీ బర్న్‌హామ్ సుదీర్ఘకాలం తర్వాత మళ్లీ పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన మేకర్‌ఫీల్డ్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. దీంతో ప్రధాని పదవికి బరిలో నిలిచేందుకు ఆయనకు మార్గం సుగమమైంది. ప్రస్తుతం బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పార్టీకి నాయకత్వం వహించే వ్యక్తి బ్రిటన్‌కు ప్రధానిగా వ్యవహరిస్తారు. లేబర్ పార్టీలో బర్న్‌హామ్‌ను కీర్ స్టార్మర్‌కు ప్రధాన ప్రత్యర్థిగా పేర్కొంటారు. "ప్రజలు నాపై నమ్మకం పెడితే నేను రాజకీయాలను మార్చేస్తా" అంటూ ఆండీ ఇటీవల తన రాజకీయ ఆకాంక్షను బయటపెట్టారు.

**మూడోసారి లక్ కలిసొచ్చేనా..?**

ఆండీ ముర్రే బర్న్‌హామ్ 1970లో వాయువ్య ఇంగ్లాండ్‌లోని మెర్సీసైడ్‌లో జన్మించారు. రాజకీయాలపై



ఆసక్తితో లేబర్ పార్టీలో చేరిన ఆయన.. 2001 నుంచి 2017 వరకు ఎంపీగా పనిచేశారు. మాజీ ప్రధాని గార్డన్ బ్రౌన్ హయాంలో క్యాబినెట్‌లో కీలక పదవులు చేపట్టారు. ట్రెజరీ, కల్చరల్, ఆరోగ్య మంత్రిత్వ శాఖల్లో పనిచేశారు. లేబర్ పార్టీలో నాయకత్వ పగ్గాల కోసం ఆండీ గతంలో రెండు సార్లు పోటీపడ్డారు. 2015, 2017లో ఆ బాధ్యతల కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. ఆ తర్వాత ప్రధాని కావాలన్న తన కలను పక్కనబెట్టి.. 2017లో గ్రేటర్ మాంచెస్టర్‌కు మేయర్‌గా ఎన్నికయ్యారు. అక్కడ ఆయన రాజకీయ కెరీర్ కీలక మలుపు తిరిగింది.

**అలా 'కింగ్ ఆఫ్ ది నార్త్' పేరు..**

2020లో కొవిడ్ మహమ్మారి సమయంలో నాటి ప్రధాని బోరిస్ జాన్సన్ ప్రభుత్వంపై ఆండీ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. లాక్‌డౌన్ ఆంక్షల వల్ల ప్రభావితమైన ఉత్తర ఇంగ్లాండ్‌కు ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని నాడు ఆయన ఆరోపించారు. అంతేగాక.. నిధుల కేటాయింపుల్లోనూ లండన్‌కు, ఉత్తర ఇంగ్లాండ్‌కు మధ్య బోరిస్ సర్కారు వివక్ష చూపిందని మండిపడ్డారు. దీంతో ఆండీ పేరు నాడు మీడియా, సోషల్ మీడియాలో మార్మోగింది. దేశవ్యాప్తంగా ఆయన పాపులారిటీ పెరిగింది. ఈ క్రమంలోనే ఆండీ మద్దతుదారులు ఆయనను 'కింగ్ ఆఫ్ ది నార్త్'గా అభివర్ణించారు. ప్రముఖ టీవీ సిరీస్ 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' రిఫరెన్స్‌తో ఆయనకు ఈ పేరు పెట్టారు. ఈ సిరీస్‌లోనూ ఉత్తర ప్రాంతాల పాలకులు తరచూ రాజు పాలనను ఎత్తిచూపుతారు.
గ్రేటర్ మాంచెస్టర్ మేయర్‌గా ఆండీ పాలనకు కూడా దేశవ్యాప్తంగా పేరొచ్చింది. ప్రభుత్వ రవాణాను మెరుగుపర్చడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చేలా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం, అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణాలను చేపట్టడం వంటివి చర్యలు జాతీయ మీడియాను ఆకర్షించాయి. అదే పాపులారిటీతో ఆండీ ఇప్పుడు దేశ పార్లమెంట్‌లోకి మళ్లీ అడుగుపెట్టగలిగారు. ఈ క్రమంలోనే కీర్ స్టార్మర్ రాజీనామాతో లేబర్ పార్టీ నాయకత్వ పగ్గాల కోసం పోటీ పడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## అమెరికాలో విషాదం..

### మహబూబ్‌నగర్ జిల్లా యువకుడి మృతి

**బిజినేపల్లి:** అమెరికాలో మరో తెలుగు యువకుడు ప్రాణాలు కోల్పోవడం విషాదం నింపింది. తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సాయి అరుణ్ రెడ్డి (26) ఫ్లోరిడాలో హఠాన్మరణం చెందాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న అతడి మరణ వార్తతో బిజినేపల్లి మండలంలోని అతడి స్వగ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.



వివరాల్లోకి వెళ్తే.. బిజినేపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన సరళ, వెంకట్ రెడ్డి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. బీటెక్ పూర్తవ్వడంతో 2022లో ఫ్లోరిడాకు వెళ్లిన అరుణ్.. అక్కడే జాబ్ చేస్తూ నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తాను నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌లో అనుమానాస్పద రీతిలో విగతజీవిగా పడి ఉండటంతో.. తోటి స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. అరుణ్ గత కొంతకాలంగా థైరాయిడ్ సమస్యతో బాధ పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే, అతడి మృతికి గల పూర్తి కారణాలు మాత్రం ఇంకా తెలియలేదు. సోమవారం అరుణ్ భౌతికకాయానికి పోస్టుమార్టం పూర్తవుతుందని, అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### కాంగ్రెస్ బూటకపు హామీలను నమ్మి ప్రజలు

## మోసపోయారు

ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్ధాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు.

**ఇబ్బంది పెట్టిన ప్రతీ ఒక్కరికీ సమాధానం ఇస్తా**

వరంగల్: వచ్చే ఐదేళ్లు ఎవ్వరినీ మరచిపోమని, సిఎం చిట్టి నాయుడును అస్సలు వదిలిపెట్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తోపాటు నియోజకవర్గానికి చెందిన నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని మర్చిపోం.. మనమీద కేసులు పెట్టినోడిని మరిచిపోం. మనతో నిలబడినోళ్లను కూడా మరిచిపోమన్నారు. తప్పకుండా చెప్తున్నా.. నేను కేసీఆర్ సారంతా మంచోన్నైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది.. పక్కా విడిచిపెట్టనని హెచ్చరించారు.

# మరింత కొత్తగా వాట్సప్..

## త్వరలో సరికొత్త ఫీచర్లు!


ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ రానున్న రోజుల్లో మరింత కొత్త రూపు సంతరించుకోనుంది. సెక్యూరిటీ, ప్రైవసీకి ప్రాధాన్యమిస్తూ మరిన్ని అప్‌డేట్‌లను మెటా తీసుకురాబోతుంది స్కామ్ అలర్ట్స్, వాయిస్ నోట్స్, వన్స్ టెక్ట్స్ మెసేజ్ వంటి పలు ఫీచర్లను పరీక్షిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలను వాట్సప్ అప్‌డేట్లు అందించే వాబీటా ఇన్ఫో తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఇవి త్వరలోనే ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. మరి ఆ వివరాలేంటో లుక్కేద్దామా? స్కామ్ అలర్ట్స్: ఈ ఫీచర్ ప్రత్యేకంగా ఆండ్రాయిడ్ యూజర్ల కోసం పరీక్షిస్తోంది. తెలియని నంబర్ల చాట్ ఓపెన్ చేయగానే 'ఇది స్కామ్ అయ్యుండొచ్చు' అని హెచ్చరిస్తుంది. అయితే, ఆ చాట్ కొనసాగించాలా? వద్దా? అని పూర్తిగా వినియోగదారుడి ఇష్టం. వాయిస్ నోట్స్: ఆండ్రాయిడ్ యూజర్లకు వాట్సప్ వాయిస్ సందేశాలు మరింత సులభం కానున్నాయి. ఫోన్ హోమ్ స్క్రీన్ నుంచే వాయిస్ మెసేజ్‌లు పంపొచ్చు. ఇందుకు వాట్సప్ వాయిస్ నోట్ ఫీచర్‌ను విడ్జెట్‌ల సెట్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్ వస్తే వాయిస్ సందేశాలు పంపే యూజర్లకు అస్తమానం



వాట్సప్ ఓపెన్ చేసే అవసరం తప్పుతుంది.

**వన్స్ టెక్ట్స్ మెసేజ్:** వాట్సప్‌లో అప్పటికప్పుడు పంపే డిస్సప్పియర్ ఫొటోలు, వీడియోలు, వాయిస్ నోట్స్ ఉన్నాయి. ఇక ఈ జాబితాలో టెక్ట్స్ మెసేజ్‌లూ చేరనున్నాయి. అంటే అవతలి వ్యక్తి సందేశాలు చూడగానే మాయమైపోతాయి. వీటిని కాపీ చేయడం, ఫార్వార్డ్ చేయడం, సేవ్ చేసుకునే ఆప్షన్లు ఉండవు.

**షెడ్యూల్డ్ మెసేజ్:** యూజర్లకు ఎంతగానో ఉపయోగపడే మరో ఫీచర్ త్వరలో రానుంది. యూజర్లు పంపాలనుకునే సందేశాలను ముందుగానే సెట్ చేసుకోవచ్చు. ఆ సమయానికి వాట్సప్ ఆటోమెటిక్‌గా డెలివరీ చేస్తుంది. ముఖ్యంగా సన్నిహితుల పుట్టిన రోజులు, పెళ్లి రోజుల సమయంలో ఈ సదుపాయం ద్వారా విషెస్‌ను ముందుగానే షెడ్యూల్ చేసి పెట్టుకోవచ్చు. ఐఓఎస్ యూజర్లకు ఈ ఫీచర్ ముందుగా రాబోతోంది.



# లైబ్రరీలకు మళ్లీ జీవం..

## ఫిన్లాండ్‌లో ఆసక్తికర ప్రయత్నం

మీరు లైబ్రరీకి వెళ్లారు. అక్కడ పుస్తకాలే కాకుండా.. ఒక అంతస్తులో ఎవరో కుట్టుమిషన్ మీద బట్టలు కుడుతున్నారు. మరొక అంతస్తులో ఒక యువకుడు 'శాక్సాఫోన్' వాయిస్తూ తన మొదటి మ్యూజిక్ ట్రాక్ రికార్డ్ చేస్తున్నాడు. ఇంకోవైపు పిల్లలు 3డీ ప్రింటర్‌తో బొమ్మలు తయారు చేస్తున్నారు. మరోవైపు, వృద్ధులు కొందరికి పాఠాలు బోధిస్తున్నారు. వింతగా ఉందా? కానీ, ఇది అక్షరాల నిజం. ఫిన్లాండ్ దేశంలోని లైబ్రరీలు ఇప్పుడు కేవలం పుస్తకాలు చదువుకునే చోటు మాత్రమే కాదు.. అవి ఆ దేశ ప్రజాస్వామ్యానికి, సమాజ ఎదుగుదలకు బలమైన పిల్లర్లుగా మారుతున్నాయి. ఫిన్లాండ్ రాజధాని హెల్సింకీలో ఉన్న 'ఓడి' లైబ్రరీ.. ప్రపంచంలోనే అత్యంత ఆధునికమైందిగా గుర్తింపు పొందింది. ఉదయం 8 గంటలకే ప్రజలు ఈ లైబ్రరీ లోపలికి వెళ్లడానికి క్యూ కడతారు. మధ్యాహ్నానికి ఇక్కడ సీటు దొరకడం కూడా కష్టమే. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో లైబ్రరీలు మూతపడుతుంటే, ఫిన్లాండ్ మాత్రం వాటిని మరింత విస్తరిస్తోంది.

**లైబ్రరీలో కుట్టు మిషన్‌లు ఎందుకు?**

నగరాల్లో ఉండే ప్రజలు చిన్న ఇళ్లల్లో ఉంటారు. వారికి కుట్టుమిషన్ లాంటి వస్తువులు సంవత్సరానికి ఒకట్రెండు సార్లు మాత్రమే అవసరమవుతాయి. అలాంటప్పుడు 'సొంత డబ్బులు పెట్టి కొనడం ఎందుకు? మన పన్నుల డబ్బుతో నడిచే లైబ్రరీ నుంచి ఉచితంగా తెచ్చుకోవచ్చు కదా' అంటారు లైబ్రరీ అధికారులు. దీంతో ప్రజలు లైబ్రరీలవైపు అడుగులు వేస్తున్నారు. ఇక్కడికి వచ్చే వారు కేవలం కుట్టుమిషన్లే కాకుండా, టెన్నిస్ రాకెట్లు, స్విమ్మింగ్ పూల్ పాస్‌లు ఇలా ఉపయోగపడే వాటిని ఉచితంగా అద్దెకు తీసుకోవచ్చు. అయితే వీటన్నింటికీ లైబ్రరీ కార్డు తప్పనిసరి. ఇక్కడ పుస్తకాల తర్వాత ప్రజలు ఎక్కువగా 'స్పేస్‌ను (స్థలం) అద్దెకు తీసుకుంటారు. మీటింగ్‌లు పెట్టుకోవడానికి, చదువుకోవడానికి, రాజకీయాంశాలు చర్చించుకోవడానికి ఇక్కడి రూమ్స్‌ను ఉచితంగా బుక్ చేసుకోవచ్చు.

**మెరుగైన ప్రజాస్వామ్యం కోసం..**

ఫిన్లాండ్ చట్ట ప్రకారం, లైబ్రరీలు కేవలం చదువు కోసమే కాదు, ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను పెంపొందించడానికి ఉపయోగపడాలి. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న అనేక లైబ్రరీలు ప్రజలకు ఎన్నో సదుపాయాలు ఉచితంగా కల్పిస్తున్నాయి. ఇక్కడ ఒక ప్రొఫెసర్, ఒక నిరుద్యోగి, ఒక నిరాశ్రయుడు.. ఎవరైనా సరే ఒకేచోట కూర్చొని మాట్లాడుకుంటారు. పేద, గొప్ప అనే తేడా ఉండదు. నిజమైన ప్రజాస్వామ్యానికి, సమానత్వానికి ఈ లైబ్రరీలే నిలువెత్తు సాక్ష్యాలు.
ప్రభుత్వ డిజిటల్ సేవలు ఎలా వాడాలో తెలియని వారికి ఇక్కడ లైబ్రేరియన్లు స్వయంగా సహాయం చేస్తారు.
పెట్టుబడికి ఐదింతలు లాభం ఒక పరిశోధన ప్రకారం.. లైబ్రరీలపై పెట్టే ప్రతి డాలర్ పెట్టుబడికి, సమాజానికి 3-5 డాలర్ల విలువైన ప్రయోజనం తిరిగి వస్తుంది. ప్రజల్లో జ్ఞానం పెరగడానికి, ఉపాధి అవకాశాలు మెరుగుపడటం, మానసిక ఉల్లాసం కలగడంవల్ల దేశం శరవేగంగా ఎదుగుతోంది. పుస్తకాల అల్మారాల నుంచి మొదలై.. నేడు సమాజాన్ని నడిపించే శక్తులుగా మారిన ఫిన్లాండ్ లైబ్రరీల నుంచి ప్రపంచ దేశాలు నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
23 జూన్ 2026

# డ్రైవర్లుగా.. మైనర్లు ట్రాక్టర్

## అక్రమ ఇసుక రవాణా జోరు



- పిల్లల భవిష్యత్తుతో చెలగాటం
- బడి బాట మరచి డ్రైవింగ్ బాట పట్టిన విద్యార్థులు
- అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయి
- అక్రమ రవాణా అరికట్టాలని మండల ప్రజల డిమాండ్

**జగిత్యాల జిల్లా క్రైమ్, జూన్ 20 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని గణేష్‌పల్లి, తదితర గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా పగలు, రాత్రి తేడా లేకుండా కొనసాగుతోంది. మైనర్లే ట్రాక్టర్ డ్రైవర్లుగా, క్లీనర్లుగా వ్యవహరించడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. బడికి వెళ్లే విద్యార్థులే పని బాట పట్టడం, అక్రమ రవాణా చేపట్టడం వంటి సంఘటనలతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన సంబంధిత అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదని మండల ప్రజలు కోరుతున్నారు. తరగతి గదిలో పాఠాలు నేర్చుకునే విద్యార్థులే డ్రైవర్లుగా కొనసాగడంతో పిల్లలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి.
రాష్ట్ర ప్రభుత్వం బడి వయసు పిల్లలను బడిలో చేర్చాలని జిల్లా వ్యాప్తంగా పలు పథకాల పేరిట అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిన సారంగాపూర్‌లో కనుమరుగయ్యాయి. మైనర్లతో పలు ప్రమాదాలు పొంచి ఉన్నాయి.
డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, అతి వేగంగా వాహనాలు నడపడం, మద్యం తాగి వాహనాలు నడపడం వంటి కారణాలతో పలు రోడ్డు ప్రమాదాలు జిల్లా వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, సారంగాపూర్ తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులచే సమన్వయపరిచి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని, మైనర్ల వాహనాలు నడపడం అరికట్టాలని, పిల్లల ఉజ్వల భవిష్యత్తును కాపాడాలని మండల ప్రజలు, విద్యావేత్తలు కోరుతున్నారు.

# బీజేపీతోనే నా రాజకీయ ప్రస్థానం

- బహిష్కరణ వ్యవహారంలో నిజాలు త్వరలో వెలుగులోకి వస్తాయి: రామకృష్ణ
- కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి



**సికింద్రాబాద్, జూన్ 22 (జనంసాక్షి):** తన ఊపిరి ఉన్నంత వరకు భారతీయ జనతా పార్టీతోనే ఉంటానని, పార్టీ నుంచి తన బహిష్కరణ అంశం క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉందని, త్వరలోనే వాస్తవాలు ప్రజల ముందుకు వస్తాయని కంటోన్మెంట్ బీజేపీ బహిష్కృత నేత, మాజీ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన టీపీటీ (టెర్మినల్ ట్యాక్స్ పరిహారం) బకాయిల విషయంలో అనేకసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే న్యాయపోరాటం కొనసాగుతోందని, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ఫామ్-1 జారీ చేసినట్లు వెల్లడించారు. 2023లో తాను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడిగా ఉన్న సమయంలోనే ఈ అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా టీపీటీ బకాయిల కోసం న్యాయపోరాటం చేసి సుమారు రూ.80 కోట్ల బకాయిలను కంటోన్మెంట్ బోర్డుకు రాబట్టగలిగామని, ఆ నిధులను స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించినట్లు తెలిపారు.
కంటోన్మెంట్ ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు మాత్రమే కాకుండా, కంటోన్మెంట్ బోర్డుకు కూడా సమానంగా కేటాయిస్తే అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగే అవకాశముందని అభిప్రాయపడ్డారు. నిధుల కొరత కారణంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ పరిధిలోని మడ్‌ఫోర్ట్ ప్రాంతంలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాల సమస్యలను ప్రస్తావిస్తూ, వారికి శాశ్వత గృహ వసతి కల్పించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం భూబదలాయింపుకు ముందుకు వచ్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుల కోసం రక్షణ శాఖ భూములు వినియోగించినందుకు పరిహారంగా లభించిన రూ.303 కోట్లను కంటోన్మెంట్ ఖాతాలో జమ చేయించడంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర మంత్రులు కీలక పాత్ర పోషించారని రామకృష్ణ పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే స్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.
పార్టీ బహిష్కరణ అంశంపై స్పందిస్తూ, తాను ఎప్పటికీ బీజేపీ కార్యకర్తగానే కొనసాగుతానని, పార్టీ సిద్ధాంతాల పట్ల తనకు పూర్తి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. క్రమశిక్షణ కమిటీ పరిశీలన అనంతరం అన్ని విషయాలు స్పష్టమవుతాయని అన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి: సీఐ దూది రాజు



**మర్రిగూడ, (జనంసాక్షి):** మర్రిగూడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దూది రాజు సూచించారు. యువత దేశ భవిష్యత్తు అని, వారి జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. సీఐ దూది రాజు మాట్లాడుతూ, సమాజాన్ని, పిల్లల భవిష్యత్తును కలుషితం చేస్తున్న అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశ భద్రత కోసం నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, భారతదేశాన్ని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా బాలికలు ఆటోలలో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, టీవీ సీరియల్స్, సెల్‌ఫోన్లు, సినిమాలపై అధికంగా సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, విద్యార్థులు లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరాదని హితవు పలికారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. వెంకటేశం మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రపంచంలోనే డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి చిరు వ్యాపారస్తుల పక్షాన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


**కూకట్ పల్లి జూన్ 22(జనంసాక్షి ):** కేపీహెచ్‌బీ 3వ ఫేజ్ పోచమ్మ ఆలయం సమీపంలోని చిరు వ్యాపారస్తులను సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి పరామర్శించారు. ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా, నోటీసులు ఇవ్వకుండా దశాబ్దాలుగా జీవనోపాధి సాగిస్తున్న వ్యాపారుల దుకాణాలను కూల్చివేయడం బాధాకరమని ఆయన అన్నారు. ట్రేడ్ లైసెన్సులు, జీహెచ్‌ఎంసీ గుర్తింపు కార్డులు ఉన్న వారిని కూడా తొలగించడం సరికాదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూకట్‌పల్లిలో అభివృద్ధి చేయకుండా పేదల జీవనోపాధిపై దెబ్బకొడుతోందని విమర్శించారు. అనంతరం జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్‌ను కలిసి బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.



### ఎల్బీనగర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో

# రూ.87 కోట్లతో స్కైవాక్ నిర్మాణం

### టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్



**హయత్ నగర్, జూన్ 22 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో రూ.87 కోట్ల వ్యయంతో నిర్మించనున్న స్కైవాక్ పనులకు సంబంధించిన ఏర్పాట్లను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో స్కైవాక్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజలు సురక్షితంగా రోడ్డు దాటే అవకాశం కలుగుతుందని తెలిపారు. మెట్రో స్టేషన్ నుంచి నాలుగు దిశల్లో నేరుగా ప్రజలు వెళ్లే విధంగా ఆధునిక సౌకర్యాలతో స్కైవాక్‌ను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇటీవల బి.ఎన్.రెడ్డి నగర్‌లో ఎకో పార్క్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయగా, తాజాగా స్కైవాక్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో వర్షపు నీరు నిల్వ కాకుండా ఉండేందుకు రూ.81 లక్షల వ్యయంతో వరద నీటి పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.
నగర సుందరీకరణలో భాగంగా రూ.1.50 కోట్లతో బ్యూటిఫికేషన్ పనులు కొనసాగుతున్నాయని, రూ.1.37 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మధుయాష్కి గౌడ్ స్పష్టం చేశారు.

# టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా గాజీపూర్‌లో అవగాహన కార్యక్రమం

- 140 మందికి వైద్య పరీక్షలు, 74 మందికి ఎక్స్‌రేలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి



**పెద్దేముల్, జూన్ 22 (జనంసాక్షి):** 99వ రోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "టీబీ ముక్త్ భారత్ అభియాన్" లక్ష్య సాధన కోసం గాజీపూర్ గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం, వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల హేమలత లాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
కార్యక్రమంలో మొత్తం 140 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో అధిక ప్రమాదం ఉన్న 74 మందికి డిజిటల్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. అనుమానిత కేసుల స్పుటం నమూనాలు ల్యాబ్‌కు పంపించారు. రిపోర్ట్ వచ్చిన వెంటనే రోగులకు నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేసి ఉచిత మందుల కిట్ అందజేస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల హేమలత లాల్ రెడ్డి మాట్లాడుతూ "టీబీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వ్యాధి ఎవరికైనా, ఏ వయసులోనైనా రావచ్చు. సిగ్గు, భయం వల్ల దాచిపెట్టుకోకుండా బయటకు చెప్పాలి. ప్రభుత్వం వ్యాధి నిర్ధారణ అయిన ప్రతి రోగికి ఉచితంగా మందులు ఇస్తుంది. పైగా పోషకాహార భృతి కింద నెలకు 500 నిక్షయ్ పోర్టల్ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుంది. వ్యక్తిగత ఆరోగ్యం పైన పరీక్షలు నిర్వహించుకోవడం మరింత ధైర్యం ఇస్తుంది. అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే వైద్యుల సలహా మేరకు తగిన చికిత్స చేసుకోవడం ఎంతో ముఖ్యం" అని గ్రామ ప్రజలకు సూచించారు.
పెద్దేముల్ పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ శ్వేత మాట్లాడుతూ "క్షయ అనేది మరణించే వ్యాధి కాదు. ముందుగా గుర్తించి సకాలంలో చికిత్స తీసుకుంటే 100% నయం అవుతుంది. 2 వారాలకు పైగా దగ్గు, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీలో ఉచిత పరీక్ష చేయించుకోవాలి. వైద్యుల సలహాలు ఎంతో అవసరం. మధ్యలో మందులు ఆపేస్తే వ్యాధి తిరిగి వచ్చి ప్రాణాంతకంగా మారుతుంది" అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య బృందంతో పాటు పల్లె దవఖానా వైద్యులు డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పి అశోక్ రెడ్డి, ఏఎన్ఎం నర్సుబాయి సమాధాన, సోని, ఆశా వర్కర్స్ సుజాత, లక్ష్మి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు నసీర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 1075 సర్వే నంబర్ స్థల వివాదం

- కబ్జా ఆరోపణలపై అదనపు కలెక్టర్‌కు భీమయ్య ప్రజావాణిలో ఫిర్యాదు
- గతంలో ఎంఆర్వో, తహసీల్దార్‌కు ఫిర్యాదులు చేసినా చర్యలు లేవు
- క్షేత్ర పర్యటన చేసి న్యాయం చేయాలని బాధితుడి డిమాండ్
- రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర వివాదం

**జగిత్యాల జిల్లా క్రైమ్, జూన్ 22 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవన సముదాయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో 1075 సర్వే నంబర్ స్థల వివాదంపై రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని పల్లికొండ భీమయ్య నేరుగా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లతకు ఫిర్యాదు చేశారు.
వివరాల్లోకి వెళితే 1075 సర్వే నంబర్‌లో 14 గుంటల స్థలం ఉందని, 1980 సంవత్సరంలో 7.5 గుంటల భూమి కాలగిరి గంగారెడ్డికి బైనామా ద్వారా అమ్మకం చేశాడని, రోడ్డుకు పోగా సుమారు 200 గజాల స్థలం మిగిలి ఉండడంతో బెట్టు రాతి వేసుకొని తన దినంలో ఉన్నట్లు బాధితుడు తెలిపారు. ఈ విషయమై ప్రజావాణి కార్యక్రమంలో గతంలో ఎంఆర్వోకి డిసెంబర్ 15, 2025, ఫిబ్రవరి 5, 2025, ఏప్రిల్ 19, 2025 తేదీల్లో నేరుగా ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడంతో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లతకు నేరుగా ఫిర్యాదు చేశారు.
1075 సర్వే నంబర్ స్థలాన్ని లింక్ డాక్యుమెంట్ లేకుండా దొడ్డ వసంత రెడ్డి వద్ద కొనుగోలు చేసిన కటుకం రాజేశం డాక్యుమెంటరీ నిజమైనదని రెవెన్యూ డివిజనల్ అధికారి జగిత్యాల్‌కి తహసీల్దార్ రాయికల్ తప్పుడు సమాచారం ఇచ్చారని బాధితుడు ఆరోపించారు. కావున పల్లికొండ భీమయ్య బాధితుడైన తనకు, తండ్రి పల్లికొండ గంగయ్య వద్ద స్థలం కొనుగోలు చేసిన కాలగిరి గంగారెడ్డికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో బాధితుడు తన గోడును జిల్లా ఉన్నతాధికారులకు తెలిపారు. పూర్తి స్థాయిలో జగిత్యాల జిల్లా ఉన్నత అధికారులు క్షేత్ర పర్యటన చేసి బాధితుడికి న్యాయం జరిగేలా చూడాలని పల్లికొండ భీమయ్య కోరారు.

### ప్రధానమంత్రి స్వనిధి పథకం కింద

# స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల అభివృద్ధి

- సైబరాబాద్‌లో ఆధునిక ఫుడ్ హబ్‌లకు ప్రతిపాదనలు
- మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహణ
- మల్కం చెరువు ప్రాంతాన్ని సందర్శించిన బృందం



**శేరిలింగంపల్లి, జూన్ 22 (జనంసాక్షి):** ప్రధానమంత్రి స్వనిధి పథకం అమలులో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం పరిధిలో ఆధునిక స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల అభివృద్ధికి ప్రతిపాదనలు పొందిస్తున్నట్లు కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అనిల్ ప్రకాష్ మరియు విజయవాడ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చెందిన జయేశ్ కుమార్ తెలిపారు.
ఈ మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సోమవారం వారు సందర్శించి సీఎంసీ కమిషనర్ సృజన, అడిషనల్ కమిషనర్‌ను కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ ప్రకాష్ మరియు జయేశ్ కుమార్ మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల రూపకల్పన, అభివృద్ధి మరియు నిర్వహణపై సీఎంసీ కమిషనర్‌తోపాటు ఇతర అధికారులతో చర్చించడం జరిగిందన్నారు.
ప్రతిపాదిత స్ట్రీట్ ఫుడ్ హబ్‌లలో పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అందుబాటు ధరల్లో అందించేలా ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ఆటో డ్రైవర్లు, కార్మికులు, విద్యార్థులు, కుటుంబాలు మరియు సాధారణ ప్రజలు ఒకే వేదికపై నాణ్యమైన ఆహారాన్ని ఆస్వాదించేలా ప్రతి స్ట్రీట్ ఫుడ్ హబ్‌ను ఇన్నోవేటివ్‌గా అభివృద్ధి పరచేందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. స్ట్రీట్ ఫుడ్ హబ్‌లకు విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు మరియు క్రీడాకారుల భాగస్వామ్యంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఒక విప్లవాత్మక కార్యక్రమానికి మరింత ప్రచారాన్ని అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల ద్వారా వీధి వ్యాపారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు, స్థానిక వ్యాపారాభివృద్ధికి ప్రోత్సాహం, పౌరులకు పరిశుభ్రమైన, ఆకర్షణీయమైన ప్రజా వేదికలు అందుబాటులోకి వస్తాయని సీఎంసీ కమిషనర్ సృజన వివరించారు. ఇందులో భాగంగా ప్రతిపాదిత మల్కం చెరువు ప్రాంతాన్ని బృందం సందర్శించి, పర్యాటక ప్రాంతాలతో అనుసంధానం మరియు ప్రత్యేక బస్సు సౌకర్యాలపై కూడా చర్చించినట్లు వారు తెలియజేశారు.

# ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలి

- ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 22 (జనంసాక్షి) :**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ" కార్యక్రమంపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు గణన పత్రాలు ( పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు గణన పత్రాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయడంతో పాటు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూలై 31, 2026న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం అందిన అభ్యంతరాలు, దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. అలాగే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు వీలైనంత త్వరగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో గిరి, తహసీల్దార్ హిమబిందు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తా : శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**మర్పల్లి జూన్ 22 (జనంసాక్షి) :**
మండల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తానని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం మర్పల్లి మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి రఫీయోద్దీన్, వారి కార్యవర్గం ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వ కలిసి శాలువా శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ పతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది శాసనసభాపతిగా మీ ఎమ్మెల్యే నేను నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామాలలో ఎలాంటి అవసరాలు ఉన్న నాకు నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు యు రవీందర్, సర్పంచులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఎస్ కొండల్ రెడ్డి, మండలధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

## పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

**బొంరాస్ పేట, జూన్ 22 (జనం సాక్షి):**
మండల పరిధిలోని లోతుకుంట తండాలో స్థానిక సర్పంచ్ శాంతి బాయితో కలిసి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జయకృష్ణ సోమవారం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ఇల్లు లేని నిరుపేదలు ఉండరాదనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిరుపేద కుటుంబాన్ని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సొంత ఇల్లు కట్టుకున్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ నరసింహనాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

# ఒక కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదు

- సింగరేణి బొగ్గు రవాణా పూర్తి పారదర్శకం
- డిజిటల్ పర్యవేక్షణ, సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిలు
- బొగ్గు చోరీల ఆరోపణలు నిరాధారమని జీఎం స్పష్టీకరణ
- 137 సంవత్సరాల చరిత్ర కలిగిన సంస్థ ఇంధన భద్రతకు వెన్నెముక




**రామగుండం, జూన్ 20 (జనంసాక్షి):** సింగరేణి సంస్థలో ఉత్పత్తి అయ్యే ప్రతి టన్ను బొగ్గు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పటిష్ఠ పర్యవేక్షణలో ఉంటుందని, ఒక కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో బొగ్గు రవాణా వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా, డిజిటల్ పర్యవేక్షణలో సాగుతుందని తెలిపారు. సంస్థపై ఇటీవల వస్తున్న బొగ్గు చోరీలు, బొగ్గు మాయమైందనే ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. 137 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా నిలుస్తూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, పారిశ్రామిక సంస్థలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేస్తోందన్నారు. సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.

సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా వినియోగదారులకు చేరుతుందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశలో డిజిటల్ పర్యవేక్షణ, భద్రతా తనిఖీలు, ఆన్‌లైన్ రికార్డింగ్ వ్యవస్థలు అమలులో ఉన్నాయని చెప్పారు. రోడ్డు మార్గంలో రవాణా చేసే వాహనాలకు ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిలు, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ఆధారిత బూమ్ బ్యారియర్లు, సాటిలైట్ బేస్డ్ నావిగేషన్ సిస్టమ్ ట్రాకింగ్ వ్యవస్థలు అమర్చినట్లు తెలిపారు. వాహనం ఎక్కడ ఉంది, ఏ మార్గంలో ప్రయాణిస్తోంది, ఎక్కడ ఆగింది వంటి వివరాలు రియల్ టైమ్‌లో పర్యవేక్షించబడతాయని వివరించారు. జియో ఫెన్సింగ్ సాంకేతికత ద్వారా వాహనం నిర్దేశిత మార్గం నుంచి మళ్లితే వెంటనే సంబంధిత అధికారులకు హెచ్చరికలు చేరుతాయని పేర్కొన్నారు. గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, వెయిబ్రిడ్జిలు, రైల్వే సైడింగులు, స్టాక్ యార్డుల వద్ద వందలాది సీసీ కెమెరాలు 24 గంటలూ పనిచేస్తూ ప్రతి కదలికను రికార్డు చేస్తున్నాయని చెప్పారు. ప్రతి లారీ, ప్రతి రైల్వే వ్యాగన్ బరువు బొగ్గు నికర బరువు డిజిటల్ వ్యవస్థలో నమోదు అవుతుందని, లోడింగ్ సమయంలో నమోదైన బరువును అన్‌లోడింగ్ సమయంలో సరిపోల్చి తేడాలు ఉంటే సంబంధిత కాంట్రాక్టర్ల నుంచి నష్టపరిహారం వసూలు చేస్తామని తెలిపారు. రైల్వే మార్గం ద్వారా జరిగే బొగ్గు రవాణా కూడా డేటా ప్రాసెసింగ్‌లో సిస్టమ్ అప్లికేషన్లు మరియు ఉత్పత్తులు ఆధారిత డిజిటల్ వ్యవస్థలోనే నిర్వహించబడుతుందని, ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ల ప్రకారం విద్యుత్ కేంద్రాలు, ఇతర భారీ వినియోగదారులకు బొగ్గు సరఫరా జరుగుతుందని చెప్పారు.

సింగరేణి సెక్యూరిటీ విభాగం ప్రతిరోజూ గస్తీ నిర్వహిస్తోందని, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఆకస్మిక తనిఖీలు, సర్ప్రైజ్ రైడ్లు చేపడుతున్నాయని వెల్లడించారు. క్లోజ్డ్ సర్క్యూట్ టెలివిజన్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిలు, హోలోగ్రామ్ చలానాలు, టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణ వంటి బహుళస్థాయి భద్రతా వ్యవస్థల కారణంగా బొగ్గు చోరీలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. "ప్రతి టన్ను బొగ్గు డిజిటల్ పర్యవేక్షణలో, ప్రతి రవాణా భద్రతా నిఘాలో ఉంటుంది. పారదర్శకత, బాధ్యత, సాంకేతికతే సింగరేణి బొగ్గు నిర్వహణకు మూల సూత్రాలు" అని జీఎం సుంకర మధుసూదన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాణ్యత విభాగం రామగుండం రీజియన్ జీఎం సుజయ్ మోజుందర్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇన్‌చార్జ్ జీఎం బండి సత్యనారాయణ, ఎస్వోటూ జీఎం ఎం. రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, ఐటీ మేనేజర్ ఆర్. రాజేశ్వరి, నాణ్యత విభాగాధిపతి ఆసిఫ్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

- జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 22 (జనంసాక్షి) :** జిల్లాలో రైతులకు యూరియా ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోందన్నారు. దీనివల్ల ఎరువుల సమాన పంపిణీతో పాటు అక్రమ నిల్వలు, మళ్లింపులను అరికట్టడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు.

గత వానాకాలంతో పోలిస్తే ప్రస్తుతం వరి నాట్లు నమోదైన విస్తీర్ణం తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ముందస్తుగా యూరియాను కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 5,571 ఎకరాల్లో వరి నాట్లు నమోదుకాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 250 ఎకరాల్లో మాత్రమే నాట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ గత ఏడాది ఇదే తేదీ నాటికి 2.37 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేయగా, ఈ ఏడాది 2.64 లక్షల బస్తాలను రైతులు కొనుగోలు చేశారని వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 0.65 లక్షల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, అదనంగా అవసరమైన మేరకు నిల్వలను నిరంతరం సమకూరుస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో వరి నర్సరీలు పెంచబడిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల బస్తాలకు పైగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ తగిన నిల్వలను అందుబాటులో ఉంచుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు గురికాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు.



## ప్రజావాణిలో 125 దరఖాస్తులు స్వీకరణ

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, మొత్తం 125 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పింఛన్లు, రెవెన్యూ తదితర అంశాలకు సంబంధించిన వినతులు ప్రజావాణిలో అందాయని, దూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రాకుండా ఆయా డివిజన్ పరిధిలో తమ అర్జీలను సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, గిరి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జడ్పీ సీఈవో చందర్, డీఆర్వో పాండు జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలన

**అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల సాకారం : ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా**



**మల్యాల జూన్ 22 (జనం సాక్షి) :** సర్వాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరియు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్,కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పురోగతి,ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూ ఆర్థిక సహాయం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం అమలు పై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్,కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి జిల్లాలోని పాఠశాలలు ఆరోగ్య కేంద్రం ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిఇఓ కె.రాము, డిపిఓ మదన్మోహన్,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో స్వాతి, సర్పంచ్ హనుమంతు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి: సీపీఎం

**కరీంనగర్ టౌన్, జూన్ 22 (జనం సాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని రాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండి చెరువును తలపిస్తోందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో నాలుగు ఎస్‌జీటీ పోస్టులు, ఒక అటెండర్ పోస్టు ఖాళీగా ఉండగా, ఉన్నత పాఠశాలలో మూడు ఉపాధ్యాయ పోస్టులు, ఒక అటెండర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమై వారాలు గడుస్తున్నా పోస్టులు భర్తీ చేయకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా రెండు తరగతి గదులు నిర్మించాలని, శిథిలావస్థకు చేరిన రెండు గదులను మరమ్మతులు చేసి ఆధునికీకరించాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించి, పనిచేయని బోర్‌వెల్ స్థానంలో కొత్త బోర్‌వెల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు సరిపడా నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. పాఠశాల భవనాలపైకి పెరిగిన పెద్ద చెట్లు గాలి, వర్షాల సమయంలో



ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, వాటిని వెంటనే తొలగించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం కోసం ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటిని పునర్నిర్మించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానంగా పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారని, వారికి నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించడం వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పుల్లెల మల్లయ్య, డి. నరేష్, శ్రీకాంత్, సూర్య, అరవింద్, భాస్కర్, ఇస్సాక్, ఆకాష్, సన్నీ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమావేశం నిర్వహించడం లేదని ఎంఐఎం కౌన్సిలర్ల వినూత్న నిరసన

**కార్యాలయం ఎదుట మాక్ మున్సిపల్ సమావేశం**

**బోధన్, జూన్ 22 (జనంసాక్షి) :** బోధన్ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్లు ప్రతీ నెల నిర్వహించే మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ ఆధ్వర్యంలో ఎంఐఎం కౌన్సిలర్లచే బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మాక్ మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో టెంట్లు కుర్చీలు వేసి సమావేశం హాలును ఏర్పాటు చేశారు. పట్టణంలో నెలకొన్న పారిశుధ్య లోపం, నీటి సరఫరాలో అంతరాయం, అభివృద్ధి పనుల నిలిపివేత, వారికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త, బల్దియా అధికారుల పనితీరుపై ఎంఐఎం కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖాళీ కుర్చీలపై మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ల హోదాలు రాసి వారికి తమ కాలనీలలో నెలకొన్న సమస్యలను విన్నవిస్తున్నట్లు ఖాళీ కుర్చీలతోనే మాట్లాడారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ల ఒంటెద్దు పోకడతో మున్సిపల్ సమావేశాలను నిర్వహించడం లేదని ఆరోపించారు. మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించాలని పదేపదే కోరుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ పెడచెవిన పెట్టి బోధన్ పట్టణ ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డులకు సంబంధించిన సమస్యలను అధికారులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి వాటి సమస్య పరిష్కారం కృషి చేస్తారని అయితే వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు పట్టణంలో మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ జూనియర్ కాలేజెస్ ఫ్రెషర్స్ డే సంబరాలు

- ఐఐటిల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



**కరీంనగర్ బ్యూరో, జూన్ 22 (జనంసాక్షి) :** విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి నెరవేర్చాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్. వి.నరేందర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యతో సమాజంలో చాలా గొప్ప గుర్తింపు పొందగలుగుతామని, సమయాన్ని వృధా చేయకుండా చదువులో పట్టు సాధించి అగ్రస్థానంలో నిలవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ప్రత్యేకంగా వారు విద్యా రంగం పై దృష్టి సారించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. మన తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల పాత్ర చాలా ప్రశంసనీయమై నదని విద్యార్థులకు నమ్మశక్యము గానీ ఫలితాలను సాధించి దిక్సూచి గా నిలుస్తున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి చేస్తున్నటువంటి కృషి చాలా ఆదర్శనీ యమైనదని కొనియాడారు.

డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు గత 36 సంవత్సరాలుగా తరగని ఉత్సాహంతో ఘన విజయాలే లక్ష్యంగా ముందుకు పయనిస్తూ, సమాజంలో అగ్రస్థానంలో నిలుస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సైతం అధ్యాపకుల సూచనలను పాటిస్తూ, గొప్ప ఫలితాలు సాధిస్తున్నారని గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 109 మంది విద్యార్థులు భారతదేశ ప్రఖ్యాత ఐఐటీలలో, ఎన్ఐటీలలో, ఐఐఐటిలలో సీట్లను సాధించి నూతన చరిత్రకు బీజం వేశారని చెప్పారు. వేడుకలలో భాగంగా ఐఐటీలలో, ఎన్ఐటీలలో ట్రిపుల్ ఐటీలలో సీట్లు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించా యి. తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించినందుకు ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డిని తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత
# ప్రాధాన్యత ఇస్తూ, పరిష్కరించాలి


**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఫైల్ ట్రాకింగ్ చేస్తున్నాం : జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా**



**కరీంనగర్ బ్యూరో జూన్ 22 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఫైల్ ట్రాకింగ్ చేస్తున్నామని దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా పరిష్కారించడానికి అన్ని చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 192 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ వారిగా ఆన్లైన్లో దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్నామని చెప్పారు. శాఖల వారీగా దరఖాస్తుల సంఖ్య, పెండింగ్ దరఖాస్తులను సమీక్షించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ప్రజావాణిలో అశ్విని తానాజీ వాకడే, డిఆర్ఓ స్వామి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లష్కర్‌గూడ బ్రిడ్జి నిర్మాణం వెంటనే ప్రారంభించాలి

- ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలు, కమిషన్లు ముఖ్యమా?
- వారం రోజుల్లో పనులు మొదలు కాకపోతే భారీ ఉద్యమం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ఎక్కడ?
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసన





**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 22 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని లష్కర్‌గూడ వాగుపై నిర్మించాల్సిన హై లెవెల్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. లష్కర్‌గూడ మాజీ ఎంపీటీసీ సీకా సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆందోళనలో పాల్గొన్నారు. లష్కర్‌గూడ బ్రిడ్జి వద్ద జరిగిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం కావడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. లష్కర్‌గూడ, సుర్మాయిగూడ, అనాజ్‌పూర్, మజీద్‌పూర్, గుంతపల్లి, గండిచెరువు తదితర గ్రామాల ప్రజలకు ఈ బ్రిడ్జి ప్రధాన రాకపోకల మార్గమని, ప్రతి వర్షాకాలంలో వాగులో వరద ఉధృతి పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సమస్యను గుర్తించి రూ.6.40 కోట్ల నిధులను మంజూరు చేయించామని, అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా శిలాఫలకం ఆవిష్కరించి టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేశామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు మూడేళ్లు గడుస్తున్నప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.

ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన ప్రభుత్వం కమిషన్ల కోసం కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పనులు నిలిపివేసిందని మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయడం తగదన్నారు. "ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలు, కమిషన్లు, పదవులే ముఖ్యమా?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నాలుగు సార్లు వచ్చినప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధిపై సమగ్ర నివేదిక ఇవ్వడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే మంత్రి పదవి కలలతో కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు.

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున భారీ వర్షాలు కురిసేలోపు బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది మంది ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని ఇకపై ఆలస్యం చేయరాదన్నారు. ఈ సందర్భంగా బండరావిరాల, చిన్నరావిరాల సహా సుమారు 15 గ్రామాల ప్రజలకు హానికరంగా మారే అవకాశం ఉన్న ఎకో టౌన్ పేరుతో ప్రతిపాదిస్తున్న డంపింగ్ యార్డ్ అంశంపై కూడా మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూసీ కాలుష్యం, క్రషర్ యూనిట్ల వల్ల ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని అన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లష్కర్‌గూడ బ్రిడ్జి నిర్మాణ పనులను వారం రోజుల్లోగా ప్రారంభించకపోతే స్థానిక ప్రజలతో కలిసి భారీ ప్రజా ఉద్యమాన్ని చేపడతామని మంచిరెడ్డి కిషన్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను వేగవంతం చేసి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ నిరసన కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ నాయకులు కూడా మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్, జక్కిడి రామిరెడ్డి, సురకంటి శ్రీనివాస్ రెడ్డి, పూజారి చక్రవర్తి, చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, మొగుళ్ల జీవన్ రెడ్డి తదితర నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- హాస్టల్, విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి : జిల్లా కలెక్టర్
- మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 22 (జనం సాక్షి);** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడారు.ఈరోజు ఏ ఏ ఆహార పదార్థాలు వడ్డించారో ఆరా తీశారు.మెనూ చార్ట్ పరిశీలించి,అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు వచ్చారో ఆరా తీశారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యాలయాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
23 జూన్ 2026



# భువనగిరి కోటకు పూర్వవైభవం

- టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తాం
- రోప్‌వే నిర్మించే అంశాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి

**యాదాద్రి భువనగిరి, జూన్22 (జనంసాక్షి) :** చరిత్ర కలిగిన పురాతన భువనగిరి ఖిల్లాకు పూర్వవైభవం తీసుకొస్తామని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనికి పర్యాటక శోభ కల్పిస్తామని అన్నారు. సోమవారం ఉదయం భువనగిరి ఖిల్లా పైకి రోప్ వే నిర్మించే స్థలాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫోర్ట్ రిస్టోరేషన్ చేసి చరిత్ర తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు మూడు వందల మంది ప్రయాణికులు ఖిల్లా పైకి వెళ్లేలా రోప్ వే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట , భువనగిరి ఖిల్లా, కొలనుపాక సోమేశ్వర ఆలయం, స్వర్ణగిరి కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన టూరిజం శాఖను దేశంలో నంబర్ వన్‌గా గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో చారిత్రక కట్టడాలు ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి వందలాది మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. నెలకు రెండు రోజులైనా టూరిజంకు సమయం కేటాయించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యాటక స్థలాలకు వెళ్తే ప్రజల ఆలోచనా విధానం మారుతుందని... అనేక మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు తొత్తులుగా ఉన్న అధికారులకు
# త్వరలోనే గిఫ్ట్ ఇస్తాం

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పరకాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



**హనుమకొండ ప్రతినిధి, జూన్ 22 (జనంసాక్షి) :** కాంగ్రెస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు త్వరలోనే గిఫ్ట్ ఇస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పరకాల నియోజకవర్గం దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గస్థాయి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. మొదటగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి బూత్ ఏజెంట్లు సభ్యత్వ నమోదులో చురుగ్గా పనిచేయాలని ప్రతి ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని వివరించాలని, కాంగ్రెస్ చేస్తున్న మోసాలను తెలియపరచాలని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దాడులకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను చిత్రహింసలకు గురి చేస్తు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లా పనిచేస్తున్న పోలీస్ అధికారులకు, ఇతర అధికారులకు ప్రభుత్వం ఏర్పడిన త్వరలోనే తాగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. 2025లో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తుంచుకోవా లన్నారు. పార్టీ కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజక వర్గం 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన లోనే అభివృద్ధి చెందిందని, ప్రపంచం మొత్తం వెని తిరిగి చూసేలా పరకాల నియోజకవర్గానికి టెక్స్టైల్ పార్కు తీసుకురావడం జరిగిందని ఈ ఘనత కెసిఆర్ కేటీఆర్‌దేనని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో మతి స్తిమితం లేని ఎమ్మెల్యే ఉన్నాడని ఫౌండేషన్ పేరుతో ప్రజలకు కుట్టు మిషన్లు ఇస్తే దానిని రాజకీయం చేస్తూ ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదు అని అన్నారు అదేవిధంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేరు ప్రకాష్ రెడ్డి కాదు అని డైపర్ రెడ్డి అని ఎద్దేవా చేశారు మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్ మాజీ ఎంపీ మాలోతు కవిత, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేటలో భారీ పేలుడు

- బెంగాల్‌కు చెందిన కార్మికుడి దుర్మరణం



**రంగారెడ్డి, జూన్22 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలోని బడంగ్‌పేట్ ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించడంతో ఓ కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడిని పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాకు చెందిన అనూప్ ప్రధాన్‌గా (43) గుర్తించారు. జీవనోపాధి కోసం మూడు రోజుల క్రితమే ఆయన బడంగ్‌పేట్‌కు వచ్చి ఓ డెకరేషన్ గోదాంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ ఘటన జరిగిన సమయంలో అనూప్ ప్రధాన్ చెత్త కుప్ప సమీపంలో ఉన్నాడు. ఆ సమయంలో చెత్తలో ఉన్న గుర్తుతెలియని పదార్థం ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. ఈ ఘటన తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో అనూప్ ప్రధాన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పేలుడు ప్రభావం తీవ్రంగా ఉండటంతో మృతుడి శరీర భాగాలు సుమారు 50 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డాయి. చేతులు, కాళ్లు తునాతునకలైపోవడంతో ఘటనా స్థలం భయానకంగా మారింది. ఈ దృశ్యాలను చూసిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే మీర్‌పేట్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించిన పోలీసులు పేలుడుకు కారణమైన పదార్థం ఏమిటన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం పేలుడు ప్రమాదవశాత్తూ జరిగిందా, లేక చెత్త కుప్పలో పేలుడు పదార్థం ఉండటమే కారణమా అనే కోణాల్లో విచారణ చేపట్టారు. అవసరమైతే బాంబ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో మరిన్ని వివరాలు సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు ఫోరెన్సిక్ నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# సీఎం హోదాలో విజయ్ తొలి పుట్టినరోజు

- శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ, సినీ ప్రముఖులు
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ, రాహుల్, స్టాలిన్ , పవన్ శుభాకాంక్షలు




**చెన్నై, జూన్22 (జనంసాక్షి) :** తమిళనాడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టిస్తూ ఎన్నికల్లో పోటీచేసిన తొలిసారే విజయాన్ని సాధించిన విజయ్ ముఖ్యమంత్రి హోదాలో సోమవారం పుట్టినరోజు చేసుకున్నారు. దీంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాత్రి శివకాశిలో గంటసేపు బాణాసంచా కాల్చి అభిమానులు సందడి చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయుష్షుతో జీవించాలని ప్రార్థిస్తున్నాను అంటూ ప్రధాని మోదీ సందేశం తెలిపారు. విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. అన్ని ప్రయత్నాలలో మీరు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. తమిళ ప్రజల హక్కులు, గౌరవం, ఆకాంక్షలను పరిరక్షించడంలో, రాష్ట్ర ప్రగతి కోసం కలిసి పనిచేయడంలో నేను మీకు అండగా నిలుస్తానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. విజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా. మీరు చేపట్టే అన్నీ ప్రయత్నాల్లో విజయం సాధించాలని.. ప్రజలకు ఇలానే సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియచేశారు. విజయ్ మీరెప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని.. ప్రజలకు సేవను కొనసాగించడానికి అవసరమైన శక్తిని పొందాలని కోరుకుంటూ.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్. కోట్ల మంది ప్రేమను సొంతం చేసుకున్న తమ్ముడు విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు అని నటుడు కమల్ హాసన్ తెలిపారు. హ్యాపీ బర్త్‌డే విజయ్ సర్. ఈ సంవత్సరమంతా మీకు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నానని నటి నయనతార శుభాకాంక్షలు తెలిపారు. నా సోదరుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ నటి ఖుష్బూ తెలిపారు.

## బట్టలు ఆరేస్తుండగా
# విద్యుద్ఘాతం

- భార్యాభర్తలు మృతి

**నిజామాబాద్, జూన్22 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు తగడంలో భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ముగ్గురు పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బోధన్ మండలం ఉట్‌పల్లి గ్రామానికి చెందిన దంపతులు రత్నావత్ సంజీవ్(45), జ్యోతి (41) బట్టలు ఉతికి ఆరేస్తుండగా బట్టలు ఆరవేసే తీగకు కరెంట్ వైర్లు తగిలి విద్యుత్ సరఫరా జరిగింది. దీంతో విద్యుదాఘాతానికి గురై వారిద్దరూ అక్కడే దుర్మరణం చెందారు. వారి ముగ్గురు పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. భార్యాభర్తల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం

- పిల్లలు మృతి.. చావు బతుకల్లో తల్లి



**ఖమ్మం, జూన్22 (జనంసాక్షి) :** స్వగ్రామానికి మకాం మార్చే విషయంలో భర్తతో ఓ భార్య పడిన ఘర్షణ చివరికి వారి పిల్లల ప్రాణాలను తీసేదాకా వెళ్లిన ఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలో వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు .. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుర్రాలపాడుకు చెందిన బొబ్బిలి లింగరాజు, స్వాతి దంపతులు కొద్ది నెలలుగా ఖమ్మం త్రీటౌన్ గాంధీనగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి వేదక్‌కుమార్ (7), తనీశ్ (4) అనే కుమారులున్నారు. లింగరాజు ఓ సెల్‌ఫోన్ షాపులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా షాపు నడుపలేనని, ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకోవాలని లింగరాజుకు సెల్‌ఫోన్ షాపు యజమాని చెప్పాడు. లింగరాజు ఇదే విషయాన్ని భార్యకు చెప్పాడు. స్వగ్రామానికి వెళ్లి వేరే పని చూసుకుందామని చెప్పగా భార్య స్వాతి నిరాకరించింది. ఇదే విషయమై రెండు రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భర్తపై కోపం పెంచుకున్న భార్య.. శనివారం లింగరాజు ఇంట్లో లేని సమయం చూసి.. బిస్కెట్లకు ఎలుకలమందు పూసి పిల్లలకు తినిపించింది. అనంతరం ఏమీ తెలియనట్టు భర్తకు ఫోన్ చేసింది. పిల్లలకు వాంతులు అవుతున్నాయని, త్వరగా ఇంటికి రావాలని చెప్పింది. దీంతో హుటాహుటిన ఓ మెడికల్ షాపునకు వెళ్లిన లింగరాజు.. వాంతులు తగ్గేందుకు ఓ సిరప్ తీసుకొని ఇంటికి వచ్చాడు. పిల్లలకు తాగించి పడుకోబెట్టాడు. విష ప్రభావంతో పెద్ద కుమారుడు వేదక్‌కుమార్ నిద్రలోనే కన్నుమూశాడు. చిన్న కుమారుడు తనీశ్‌కు ఆదివారం ఉదయం వాంతులు కావడంతో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మరణించాడు. పిల్లల పరిస్థితి విషమిస్తున్న తరుణంలో స్వాతి సైతం ఎలుకలమందు తినడంతో స్థానికులు ఆమెను దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. ఖమ్మం త్రీటౌన్ పోలీసులు విచారణ చేపట్టారు. ఫాదర్స్‌డే రోజున ఓ తండ్రి తన పిల్లలను కోల్పోవడం విషాదాన్ని మిగిల్చింది.

## తల్లి మందలింపుతో పారిపోయిన అక్కాచెల్లెళ్లు

- ఏలూరులో ప్రత్యక్షమైన సోదరీమణులు

**హైదరాబాద్, జూన్22 (జనంసాక్షి) :** తల్లి మందలించిందని ఇంటి నుంచి వెళ్లిపోయిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్‌లో అదృశ్యమైన ఆ ముగ్గురూ ఏపీలో ప్రత్యక్షమయ్యారు. ఈ ఘటన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఫోన్ ఎక్కువగా చూస్తున్నారని తన ముగ్గురు కుమార్తెలను తల్లి మందలించింది. దీంతో ఆ ముగ్గురూ ఇంటి నుంచి వెళ్లిపోయారు. దీంతో తన పిల్లలు కనిపించడం లేదని వారి తల్లి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఏలూరులో ఉన్నట్లు తేలింది. వారిని తిరిగి హైదరాబాద్ తీసుకొస్తున్నారు.

# బోధన్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల నిరసన

## మూడు నెలలయినా సమావేశం పెట్టనందుకు ఆవేదన



**నిజామాబాద్, జూన్22 (జనంసాక్షి) :** బోధన్ పట్టణంలోని మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటై ముడు నెలలు గడుస్తున్నా సమావేశం నిర్వహించడం లేదని బోధన్ మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాజ్ అలీ ఆధ్వర్యంలో ఎంఐఎం కౌన్సిలర్లు కార్యాలయం ఆవరణలో టెంట్ వేసి కుర్చీలలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పాలక వర్గం ఏర్పాటై మూడునెలలు పూర్తయినా నెలవారీ సమావేశాలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. అంతేకాకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు కూడా స్పందించడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు విన్నవించామని ఆయన స్పందించకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ లో సమావేశలు నిర్వహించని కారణంగానా తామే కార్యాలయం ఆవరణలో టెంట్, కుర్చీలు వేసి అధికారులను ఆహ్వానించామన్నారు. అధికారులు ఇక్కడకు కూడా రాక పోవడంతో తమ సమస్యలతో కూడిన వినతిపత్రం ఖాళీ కుర్చీకి అందచేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారుల వైఫల్యం కారణంగా సమస్యల పరిష్కారం లో వార్డుల్లో ప్రజలకు ఏం చెప్పాలో తెలియక వార్డుల్లో తిరగడం కూడా మానివేశామని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ సమావేశాలు నిర్వహించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు హెచ్చరించారు.

# చిరంజీవితో బీజేపీ అధ్యక్షుడు రామ్ భేటీ

## మోడీ 12 ఏండ్ల పాలనపై పుస్తకాలు అందజేత



**హైదరాబాద్, జూన్22 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ, సినీ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గత కొన్నేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ సినిమాలపైనే దృష్టి సారించిన చిరంజీవిని బీజేపీ కీలక నేత కలవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే అంశంపై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సంస్కరణలను వివిధ రంగాల ప్రముఖులకు వివరించే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగానే రామచందర్ రావు చిరంజీవిని కలిసి మోదీ ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాలు, ప్రచార పత్రాలను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, సామాజిక రంగాల్లో జరిగిన మార్పులపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అధికారికంగా ఇది మర్యాదపూర్వక భేటీగా చెబుతున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం పలు విశ్లేషణలు కొనసాగుతున్నాయి. చిరంజీవి తమ్ముడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్‌కు బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిరంజీవి–బీజేపీ భేటీకి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఈ సమావేశం కేవలం మర్యాదపూర్వకంగానే జరిగిందా? లేక భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు సంకేతమా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## ఏపీలో వర్ష హెచ్చరిక

**అమరావతి, జూన్22 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు సంస్థ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 నాటికి రుతుపవనాల పురోగతి ఉంటుందని అంచనా వాతావరణ శాఖ వేసింది.

# రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు

- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు హెచ్చరిక

**అమరావతి, జూన్22 (జనంసాక్షి) :** రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయని.. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. వివిధ ఘటనలకు కులమతాల రంగు పులుముతున్నారని.. వాటిని వివాదాస్పద అంశాలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌పై సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులు, అధికారులను బద్నాం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370